**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్


ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:18 | మంగళవారం ,ఆగస్ట్ 12,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# కార్గో హ్యాండ్లింగ్ కోసం లాజిస్టిక్స్ కార్పోరేషన్



- ఎకనమిక్ హబ్‌గా పోర్టులు-ఎయిర్ పోర్టులు
- సరుకు రవాణా మార్గాలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్
- షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు
- మరిన్ని పెట్టుబడుల కోసం మారిటైం పాలసీలో మార్పులు
- పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సమీక్షలో సీఎం చంద్రబాబు

ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పోరేషన్ ద్వారానే నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిర్ పోర్టులు-పోర్టుల అభివృద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. ఆపరేషనల్గా ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టుల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్ధిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేయాలి. దీనివల్ల కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. తద్వారా సంపద సృష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో..ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకోవాలి.


పేజి 2లో


## జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుపై జీవోఎం భేటీ

- 13వ తేదీన జీవోఎం భేటీ.. ప్రజల నుండి వినతులకు ఆహ్వానం
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి



జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దులు మార్పులు చేసేందుకు తగిన సూచనలు చేసేందుకై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం మొదటి సారి ఈనెల 13వ తేదీన అంటే బుధవారం ఉదయం 11 గంటలకు వెలగపూడి సచివాలయంలోని రెండో బ్లాక్ మొదటి అంతస్తులో గల కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమౌతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునః వ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ పాటించకుండా అడ్డదిడ్డంగా చేసేశారు.


పేజి 2లో


## సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

### రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం



సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు.


2లో


## రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసిన హైకోర్టు



హైదరాబాద్: రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.


మిగతాది 2లో


## ఏపీలో ఉచిత బస్సు పథకం..

### మార్గదర్శకాలు విడుదల




## వాతావరణ శాఖ హెచ్చరికలు

### అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత



వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ... సోమవారం ఉదయం జిల్లాల కలెక్టర్లు, విపత్తు నిర్వహణశాఖ అధికారులతో హోం మంత్రి అనిత సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువగా నష్టం జరగనున్న ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదకర హాట్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు- చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. తాజా పరిస్థితులపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను మంత్రి అనిత కోరారు. అన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువగా నష్టం జరగనున్న ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

## రాష్ట్రానికి భారీ వర్ష సూచన

### పిడుగులతో కూడిన వర్షం పడే ఛాన్స్




## ఏపీ మద్యం కుంభకోణం..

### అదనపు ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సిట్



# రవాణా శాఖ మంత్రి వర్యులు...ఏందన్నా ఇది..??

## ప్రయాణికులకు సౌకర్యాలు చూపవలసిన వారే...!! బస్టాండ్ కు అడ్డంగా బ్యానర్లు కట్టడం ఏందన్నా..!!

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ ఆగస్టు 11 జన సముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్డు వద్ద గత ప్రభుత్వం నిర్మించడం జరిగినది. బస్సు సెంటర్ పని పూర్తయిన ఇప్పటివరకు బస్టాండ్ ఓపెన్ చేయకపోవడం ప్రజలు పడుతున్న ఇబ్బందిని ప్రజా నాయకులు గుర్తించకపోవడం చాలా దారుణమైన పరిస్థితిగా గమనించవచ్చు అంటూ ప్రయాణికులు గ్రామస్తులు విద్యావేత్తలు చెప్పుకొస్తున్నారు. "ప్రభుత్వాల మారినా పనితీరు మారలేదే" మన జిల్లా వాసైనా రవాణా శాఖ మంత్రి రాంప్రసాదరెడ్డి ఉన్నా కూడా ఇంత దారుణంగా ఉంది, ప్రయాణికులు పరిస్థితి అంటూ విద్యావంతులు చెప్పుకొస్తున్నారు. డబ్బులు ఇచ్చి ప్రయాణం చేస్తున్నప్పుడే దారుణమైన పరిస్థితుల్లో ఉన్న ఆర్టీసీ వసతులు ఉచిత బస్సులు పెట్టిన తర్వాత ఇంకా ఎంత దారుణంగా ఉంటుందో ఊహించడానికి కూడా ఊహలకే అందలేదు అంటూ గర్భిణీ స్త్రీలు, విద్యార్థులు, స్కూల్లో టీచర్స్, ప్రొఫెసర్, గుసగుసలు పడుతున్నట్లు గమనార్హం. అంతేకాక జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతూ ఉందని రాష్ట్రమంతటా అనేక చోట్ల ప్రయాణికులకు బస్సు షెల్టర్లు లేక మరుగుదొడ్లు లేక గర్భిణీ స్త్రీలు, ముసలివారు, పేషెంట్లు డయాలసిస్ మరియు వికలాంగులు పడుతున్న ఇబ్బందులు చెప్పుకున్నా తనివి తీరవు.. అంటూ అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ స్పోక్ పర్సన్ డాక్టర్ సయ్యద్ అహ్మద్ చాలా బాధతో వ్యక్తపరిచారు.. ఉన్న బస్టాండ్లు గాని బస్సు షెల్టర్లు గాని ఉన్న వాటిని బాగు చేసి ప్రయాణికులు కావలసిన వసతలని పంచాయితీలు , మండలాలు, జిల్లాలు లో పరిశుభ్రపరిచి ప్రతి పట్టణంలో ప్రతి కిలోమీటర్ కు ఒకచోట "మురుగుదొడ్లు" ఏర్పాటు చేసి ప్రజలు వద్ద మన్ననలు పొందే విధంగా ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్నాను.. అంటూ స్పోక్ పర్సన్ డాక్టర్ సయ్యద్ అహ్మద్ చెప్పుకొచ్చారు.
చిన్న ఒరంపాడు వద్ద ముందున్న ప్రభుత్వం కట్టిన చిన్న బస్టాండు ను ఇప్పటివరకు ఇప్పుడున్న ప్రభుత్వం ఓపెన్ చేయకుండా పోవడం..? బస్టాండ్ ఎదురుగా బస్టాండ్ కనిపించకుండా 20 అడుగుల పెద్ద బ్యానర్ నాటడం..!! ప్రయాణికులు వర్షం పడినప్పుడు బస్సు షెల్టర్ లోకి వెళితే బయట వస్తున్న బస్సులు కనిపించకపోవడం..!! రోడ్డుపైన నిలబడి బస్సుల కోసం వెయిట్ చేస్తున్నా అనేక మంది ప్రయాణికులు.. వీరిని పలకరిస్తే ప్రభుత్వాల మారినా ప్రజలు జీవితాలు మారవు..! ఏ ప్రభుత్వం వచ్చినా ఇలానే ప్రజలను దోచుకు తినడమే తప్ప ప్రజలను పట్టించుకునే నాయకుడే లేడు.. అంటూ ప్రయాణికులు

**ఓబులవారిపల్లి**
**NH 716 హైవే**
**రోడ్డుపైన ఉన్న బస్టాండ్ పరిస్థితి**
**గమనించండి అయ్యా...!!**
**ఆర్టీసీ బస్టాండ్ లో మరుగుదొడ్లు లేక ఆడవారు**
**ఇబ్బంది పడుతుంటే పట్టించుకునే నాధుడే లేడు..??**
**అయ్యా ప్రయాణికులకు మరుగ దొడ్లు లేక..**
**"షుగర్ పేషెంట్లు".. పడుతున్న**
**ఇబ్బందులు అంతా ఇంతా**
**కాదు కలెక్టర్**
**సారు..!!**



చెప్పుకొచ్చారు, గంటల తరబడి బస్సుల కోసం నిలబడేతె తప్ప కూర్చోవడానికి అంత చోటు కూడా లేదు అంటూ ఒక ముసలావిడ కన్నీరు పెట్టుకుంటూ వాపోడం గమనార్హం. బస్టాండ్ అభివృద్ధి చేయని వాళ్లు ఇన్ని యాక్సిడెంట్లు జరుగుతున్నా చూసి చూడనట్టు వెళ్ళిపోతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వారిని కోరుతున్నారు.. మొన్న జరిగిన పుల్లంపేట సంఘటన మరువకు ముందుగానే రోడ్ల పైన నిలబడి ఉన్న ప్రయాణికులు మీదికి వెహికల్ దూసుకు వస్తే వాటి పరిణామం ఎవరిది..??ఎవరు సమాధానం చెప్పాలి.? కలెక్టర్ వారు లేదా రవాణా శాఖ మంత్రి వర్యులు.. ఎవరు చెబుతారు, అంటూ ప్రజలు మేధావులు విద్యావంతులు సీనియర్ రాజకీయ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు సెంటర్లు వద్ద, హాస్పిటల్ వద్ద, పాదాచార్యులకు ఇబ్బంది కలిగే చోట, బ్యానర్లు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించడం ప్రజాస్వామ్యమా..??, ప్రజలను ఇబ్బంది పెట్టడం.. ప్రజల నాయకుడి యొక్క లక్షణమా..?? ప్రజల కొరకు.. ప్రజల కోసం.. ప్రజలు చేత.. ఎన్నుకోబడినటువంటి ప్రజా నాయకులు ప్రజలకు సేవ చేయడం మర్చిపోకూడదు ప్రజలను ఇబ్బంది పెట్టిన నాయకుడు రాజకీయాలలో పుట్టగతులు లేకుండా పోయారే తప్ప మల్ల రాజకీయాల లొకి వచ్చిన వారు చరిత్రలో లేరు.. అంటూ రాజకీయ సీనియర్ నాయకులు విద్యావేత్తలు చెప్పుకొచ్చారు..

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

మొదటిపేజీ తరువాయి
మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్షయంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్షయాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. డిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.


# రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసిన హైకోర్టు

మొదటిపేజీ తరువాయి
**రేవంత్‌రెడ్డిపై కేసు దాఖలు చేసిన పిటిషనర్‌కు సుప్రీం అక్షింతలు**
రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పుర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# కార్గో హ్యాండ్లింగ్ కోసం లాజిస్టిక్స్ కార్పోరేషన్

మొదటి పేజీ తరువాయి
ఇదే సమయంలో సరుకు రవాణపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్ కార్గో, ఇన్ ల్యాండ్, మారి టైమ్ కార్గోలకు ఏపీనే కేంద్రంగా ఉండాలి. తక్కువ వ్యయం అయ్యే మార్గం ద్వారా సరుకులను రవాణా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉత్తర-దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే ఏపీనే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే.. అభివృద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. రోడ్లపై ఎక్కడా పాత్ హోల్స్ లేకుండా ఉండాలి. అలాగే ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్టివిటీ కూడా ఉంటే.. రాష్ట్రం నుంచే సరుకు రవాణా ఎక్కువగా జరుగుతుంది. కేంద్రం వద్ద నేషనల్ హైవేలకు, రైల్వేలకు నిధుల కొరత లేదు. మనం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రతిపాదనలు పంపితే వాటిని ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు.

**లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు**



రాష్ట్రంలో వివిధ మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను సమర్థంగా నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి. పోర్టులు, ఎయిర్ పోర్టుల సమీపంలో శాటిలైట్ టౌన్ షిప్పుల అభివృద్ధికి అవసరమైన సంస్థలను గుర్తించి పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలి. లాజిస్టిక్ కార్పోరేషన్ అనేది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్ మాదిరిగా ఉండాలి. ఇదే తరహాలో 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసుకుంటున్న ఎంఎస్ఎంఈ పార్కుల వద్ద కూడా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేయాలి. ఎయిర్ పోర్టులను నేషనల్ హైవేలను కలిపేలా అంతర్గత రోడ్ల నిర్మాణం ఉండాలి. అవసరమైతే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా దీనిని చేపట్టాలని సీఎం చెప్పారు.

**పెట్టుబడులను ఆకర్షించేందుకు మారిటైం పాలసీలో మార్పులు**

పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు వీలుగా మారిటైమ్ విధానంలో మార్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. పోర్టులు, టెర్మినల్స్, షిప్ బిల్డింగ్ యూనిట్లు, అంతర్గత జల రవాణా మార్గాలు, క్రూయిజ్ టెర్మినల్ల ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు అవసరమైన మార్పులు చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మత్స్య కారులకు సంబంధించిన పనిముట్లు, పరికరాలను పెట్టుకోవడానికి వీలు కల్పించేలా ఉండాలి. కంటైనర్ పోర్టుల ఏర్పాటు, అభివృద్ధిపై మీద మరింత దృష్టి పెట్టాలి. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల కంటైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయిందని.. అలాంటి పరిస్థితులు రాకూడదని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి భారీ వర్ష సూచన

మొదటిపేజీ తరువాయి
ప్రస్తుతం దక్షిణ కోస్తాంధ్రపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ కారణంగా సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పిడుగులతో పాటు- తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు- అధికారులు తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల దగ్గర ప్రజలెవ్వరూ నిలబడకూడదని ప్రజలకు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్న కారణంగా రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో, పశువులను మేపే వేళలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తాజా వాతావరణ అంచనాల ప్రకారం ... బుధవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో దక్షిణ కోస్తాంధ్రలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- సూచించింది. అల్పపీడనం బలపడితే గాలుల వేగం పెరిగి, సముద్రం ఆందోళనకర స్థితిలోకి మారవచ్చని హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, తెనాలి, ఓంగోలు, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది.మరోవైపు.. నంద్యాల జిల్లాలోని మిడ్తూర్‌లో భారీ వర్షం కురిసింది. ఉధృతంగా వాగు ప్రవహిస్తోంది. నందికొట్కూరు నుంచి నంద్యాలకు మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. శ్రీశైలం జలాశయానికి భారీ వరద కొనసాగుతోంది. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

# ఏపీ మద్యం కుంభకోణం..

## అదనపు ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సిట్

మొదటిపేజీ తరువాయి
విజయవాడ: ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ అదనపు ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 200 పేజీలతో కూడిన ఛార్జ్‌షీట్‌ను విజయవాడలోని ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు సమర్పించారు. నిందితులు ధనుంజయరెడ్డి (ఏ 31), కృష్ణమోహన్‌రెడ్డి (ఏ 32), గోవిందప్ప బాలాజీ (ఏ 33) ప్రమేయం, నగదు తరలింపు అంశాలను దీనిలో సిట్ పేర్కొన్నట్లు సమాచారం. ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డితో వీరికి గల సంబంధాలు, నగదును అంతిమ లబ్ధిదారుకు చేర్చిన విధానాన్ని ఛార్జ్‌షీట్‌లో సిట్ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణం కేసులో గత నెల 19న సిట్ అధికారులు ప్రాథమిక ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేశారు. అందులో ఉన్న 9 సంస్థలు, ఏడుగురు వ్యక్తులపై అభియోగాలు మోపింది. ఇప్పుడు దానికి అనుబంధంగా మరో ఛార్జ్‌షీట్‌ను సిట్ దాఖలు చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు 19 సంస్థలు, 29 మంది వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. రాజ్ కెసిరెడ్డి (ఏ1), బూనేటి చాణక్య (ఏ-8), పైలా దిలీప్ (ఏ-30), సజ్జల శ్రీధర్‌రెడ్డి (ఏ-6), కె.ధనుంజయరెడ్డి (ఏ-31), పి.కృష్ణమోహన్‌రెడ్డి (ఏ-32), గోవిందప్ప బాలాజీ (ఏ-33), సీహెచ్.వెంకటేశ్‌నాయుడు (ఏ-34), చెవిరెడ్డి భాస్కరరెడ్డి (ఏ-38), పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి (ఏ-4), బాలాజీ కుమార్ యాదవ్ (ఏ-35), ఈ.నవీన్ కృష్ణ (ఏ-36) సహా మొత్తం 12 మంది అరెస్టయ్యారు.

# జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుపై జీవోఎం భేటి

మొదటి పేజీ తరువాయి
దీంతో కొన్ని జిల్లాల్లో ప్రజలు జిల్లా కేంద్రంకు వెళ్లి పని చేయించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయి. మొత్తంగా జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ, వాటి సరిహద్దులు మార్చాలంటూ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో కూటమిప్రభుత్వం ఈ అంశాలపై అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను చూపేందుకు రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు మరో ఆరుగురితో మంత్రుల బృందాన్ని (జీవోఎం) ఏర్పాటు చేసింది. ఈ జీవోఎంలో మంత్రి అనగానితోపాటు మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ, హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నీటి వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. వీరంతా ఈనెల 13వ తేదీన మొదటి సారి సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా ప్రజలుగానీ, ప్రజా ప్రతినిధులు గానీ జిల్లా, మండల, గ్రామాల పేర్లు మార్పు, సరిహద్దుల మార్పుపైన వారి వినతులను సచివాలయానికి వచ్చి జీవోఎంకు సమర్పించవచ్చునని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- మహా ధర్నా కార్యక్రమంలో టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 11**




సోమవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమన్వయ సమితి ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాదులో నీ ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన మహాధర్నాలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ బాధ్యులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డంఅశోక్,గౌరవ అధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, పురువృద్ధులైనటువంటి పెన్షనర్స్ కు వైద్య పరంగా నగదు రహిత వైద్య సౌకర్యాన్ని రాష్ట్రములోని అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో అందించాలని, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ కు పెన్షనరీ బెనిఫిట్స్ దశలవారీగా కాకుండా ఒకేసారి విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలుపరుస్తూ, నూతన పి ఆర్ సి జూలై 2023 నుండి పెన్షనర్స్, ఉద్యోగ, ఉపాధ్యాయులకు వర్తించే విధంగా జీవో విడుదల చేయాలని ,పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను ఇంకా పెండింగులో ఉంచకుండా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినారు.మహా ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొంగోని వెంకటయ్య, గరిగే చంద్రయ్య, మారేపల్లి మొగిలి,పెద్దపేట రమేష్, శనిగరం నరేందర్, చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, తాటిపాముల కనకయ్య, చొ ల్లేటి మల్లారెడ్డి,గాజర్ల బుచ్చి రాజం,భారత ప్రభాకర్, గూడూరి స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరులు ఐక్యంగా ఉండాలని మన హక్కులను మనమే సాధించుకోవాలి.

- దరిపల్లి ప్రవీణ్ కుమార్
- వీరవెల్లి గ్రామ కమిటీ ఎన్నిక

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి మండలం వీరవెల్లి గ్రామ పరిధిలోని కుమ్మరి సంఘ భవనము నందు ఈ రోజు సోమవారం వీరవెల్లి గ్రామ కమిటీకి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మరియు కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ పాల్గొన్నారు. భువనగిరి మండల కమిటీ కన్వీనర్ సిలివేరు నరసింహ మరియు కో కన్వీనర్ ఏదునూరి నరేష్ గారి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నుకున్న వారి పేర్లు వరుసగా అధ్యక్షులు సిలివేరు బాలరాజు, ఉపాధ్యక్షులు సిలివేరు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి సిలివేరు నరేష్ కోశాధికారి సిలువేరు బాల నరసయ్య, సిలివేరు హరికృష్ణ మరియు సభ్యులు సిలివేరు మల్లేష్, సిలివేరు రమేష్, ఎదునూరి లక్ష్మయ్య, సిలువేరు వెంకటేశం తండ్రి చెన్నయ్య, సిలివేరు సురేష్, సిలివేరు వెంకటేష్ తండ్రి అంజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరులు ఐక్యంగా ఉండాలని మన హక్కులను మనమే సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మరియు కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ మరియు సిలువేరు గణేష్, సిలువేరు శ్రీకాంత్, సిలివేరు జగదీష్, సిలువేరు భాస్కర్, సిలువేరు కుమార్, సిలువేరు మహేష్, సిలువేరు భాస్కర్, ఎదునూరి కుమార్ మరియు గ్రామ కుమ్మరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిజాం నిరంకుశత్వని కి వ్యతిరేకం గా పోరాటం చేసి వీరమరణం పొందిన బహుజన వీరుడు బత్తిని మొగిలయ్య గౌడ్.

- ముంజాల రాజేందర్ గౌడ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 12**



మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో గౌడ జన హక్కుల పోరాట సమితి. మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, మహాత్మా జ్యోతి బా పూలె నేషనల్ అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమ కారుడు,బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్. ముంజాల రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బత్తిని మొగిలయ్య గౌడ్ 79 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి, నివాళ్లు అర్పించారు, ఈ కార్యక్రమం లో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ కమిటీ అధ్యక్షులు, జెరిపోతుల వెంకన్న గౌడ్, సమ్మెట వెంకన్న గౌడ్,బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేసి వీరమరణం పొందిన పోరాటయోధుడు బత్తిని మొగిలయ్య గౌడ్, బత్తిని మొగులయ్య గౌడ్ వరంగల్ తూర్పు కోటాలో 1918 జనవరి 2న జన్మించాడు, తల్లిదండ్రులు బత్తిని చెన్నమ్మ, మల్లయ్య దంపతులకు ఐదవ సంతానం మొగిలయ్య గౌడ్, నిజాం పాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో ప్రజలను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి బత్తిని మొగిలయ్య గౌడ్, నిజాం ప్రభుత్వం నుంచి క్రూరమైన శిక్షలు పడినప్పటికీ ఖిలా వరంగల్ లో త్రివర్ణ ప్రతాకాన్ని ఎగరవేసిన ఏకైక వ్యక్తి ఆయన,నిజం రాష్ట్రంలో త్రివర్ణ ప్రతాకవిష్కరణ అధికారంగా నిషేధించబడింది, జెండా ఎత్తడం అంటే దెబ్బలకు జైలకు,శిక్షకు మరణానికి బెదరకుండా చేసే సాహసమైన కార్యక్రమం, వరంగల్ కోటలో దేశభక్తి ఎక్కువ, ఈ దేశభక్తి కలిగిన యువకులు బత్తిని రామస్వామి గౌడ్ బత్తిని మొగులయ్య గౌడ్ సంగారబోయిన కనకయ్య,సంగరా బోయిన మల్లయ్య,పోషల కనకయ్య, అరెల్లి బుచ్చయ్య వీళ్ళు పాల్గొన్నారు, బత్తిని మొగిలయ్య గౌడ్ తన కులవృత్తి అయిన కల్లుగీతను చేసే పేదవాడు అయిన ఉద్యమ స్ఫూర్తితో 1946 ఆగస్టు 11 ఆదివారం రోజున ఉదయం ఏడు గంటలకు జెండా ఎగురవేయడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో భూపతి కృష్ణమూర్తి హైగ్రీవ చారి బత్తిని సోదరులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారని హయగ్రీవ చారి జెండా ఎగురవేయగా పిల్లలు పెద్దలు జై కొడుతుండగా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది అప్పుడే సుమారు 200 మంది రజాకార్లు వారి అనువాయిలతో కాసిం షరీఫ్ అనే రజాకార్ ఆధ్వర్యంలో జెండాను ఎత్తిన నాయకులను నిజాం అనుకూల నినాదాలు చేస్తూ ప్రాంతానికి చేరుకున్నారని ఎగిరిన జెండాను చూసి రజకార్లకు కోపం కట్టలు తెంచుకుంది,దించి కాళ్లతో తొక్కి అందరు కలిసి బత్తిని రామస్వామి గౌడ్ ఇంటి వైపు తిడుతూ అరుస్తూ బయలుదేరారు భూపతి కృష్ణమూర్తి హయగ్రీవ చారి అందరూ తదుపరి కార్యాచరణ గురించి చర్చించుకునే సమయంలో కాసిం షరీఫ్ తన రజాకర్ల ముకలా తో ఇంటిని ముట్టడించాడు జెండా ఎగరవేసిన నాయకులను చంపడమే లక్ష్యంగా, మొదలుపెట్టారు బత్తిని మొగిలయ్య గౌడ్ జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత తాళ్లు ఎక్కడానికి తాటి వనానికి వెళ్ళాడు రజాకార్లు రామస్వామి గౌడ్ ఇల్లును విషయం ఆర్య సమాజ్ కార్యకర్త చెప్పడంతో ఒక్కసారిగా నివ్వరా పోయి ఇంటి వైపుకు పరుగులు తీశాడు తన ఇంటి వెనక నుండి లోపలికి వెళ్లి పదునైన కత్తి తీసుకుని రజాకార్ల మూక మీద ఒక్కసారిగా దాడి చేశాడు అందర్నీ తరిమికొట్టాడని రజాకార్ల నాయకత్వం వహించిన ఖాసీం షరీఫ్ తో పాటు రజాకార్లంతా చీమల పుట్ట చెదిరినట్టుగా చెదిరిపోయారని రజాకార్లు రెండోసారి మొగిలయ్య పై మూకుమ్మడి దాడి చేసినప్పటికీ వారిని తరిమేశాడు మూడోసారి జరిగిన దాడిలో కాశీం షరీఫ్ బల్లెంతో మొగిలయ్య గౌడ్ వైపుకు వస్తున్నప్పుడు మొగిలియ్య తన శత్రువుని నరకడానికి తన కత్తి పైకి ఎత్తగా ఆ కత్తితన ఇంటి ముందు గల పందిరి గుంజల మధ్యలో చిక్కుకుంది ఇదే అదునుగా భావించిన షరీఫ్ మొగులయ్య గుండెల మీద పొడిచాడు అది మొదలు రజాకార్లు మూకుమ్మడి దాడిలో మొగిలయ్య అమరుడు అయినాడని,ఆయన స్ఫూర్తితో బహుజనుల పోరాటాన్ని బలోపేతం చేస్తామని, ఆయన స్ఫూర్తితో ఉద్యమాలు ముందుకు తీసుకుపోతామని అన్నారు. ఈ కార్యక్రమం లో గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ అధికార ప్రతినిధి లింగాల వీరబాద్రం గౌడ్, ప్రధాన కార్యదర్శి బూడిగే భద్రసేన గౌడ్, కార్యదర్శి, గడ్డం సమ్మయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు మద్యల శ్రీనివాస్ గౌడ్,బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్,జిల్లా కార్యదర్శి రమణ బోయినా వీరన్న తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట ఎక్సైజ్ సీఐ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్.
- ( ప్రజా పంథా) పిడిఎస్యు జిల్లా కమిటీ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 11**



ఈ సందర్భంగా సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజా పంథా) పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట, ఇల్లంతకుంట , వీణవంక మండలాలలో ఉన్న వైన్ షాప్ లో నుండి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాప్ లు లైసెన్స్ రద్దు చేయాలని బెల్ట్ షాపుల పైన చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఎక్సైజ్ సిఐ కి ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎక్సైజ్ అధికారులు.బిర్యాని సెంటర్లలో , ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో, హెూటల్లో , కిరాణా షాప్ లో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్న గ్రామాలలో ఉన్న బెల్టు షాపులలో ఏరులై పారుతున్న మద్యం పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్న వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేసి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధించిన ఎక్సైజ్ అధికారాలు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి పైన శాఖ పరమైన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధీరజ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 12**



కూకట్పల్లి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నులి పురుగులు నివారణ కొరకు ఉచిత మందులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ల ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరియు డాక్టర్లు మాట్లాడుతూ నులి పురుగులు చాలా ప్రమాదకరమైనవి, పిల్లలు అపరిశుభ్రమైన ప్రదేశాల్లో ఎక్కువగా ఆటలు ఆడటం, మల విసర్జన ద్వారా నులి పురుగులు వ్యాప్తిచెందే అవకాశాలున్నాయని అన్నారు. ఈ నులి పురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఉత్తమం అన్నారు. అలాగే భోజనం చేసే ముందు తప్పకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి మరియు పరిశుభ్రమైన నీటిని తాగాలి అని అన్నారు. పిల్లలందరూ వైద్య నిపుణులు మరియు ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని ఆరోగ్యంగా ఉండలని తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గుడ్ల శ్రీనివాస్, డాక్టర్లు డి.మౌనిక, సుజీలీల, కృష్ణవేణి, సంతోషి, రాజ్యలక్ష్మి, శిశిరేఖ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ఉర్సు ఉత్సవాలకు 2 క్వింటాల బియ్యం అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 12**



మహబూబబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ అమీర్ బాబా దర్గా నందు ముస్లిం సోదర, సోదరిమనులు లు ఈ నెల ఆగస్టు 16 న జరుపుకునే ఉర్సు ఉత్సవాలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఉర్సు కమిటీ ముస్లిం పెద్దలు అడిగిన వెంటనే స్పందించి వారికి 2 క్వింటాల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవ కమిటీ పెద్దలు మాట్లాడుతూ... ఉర్సు ఉత్సవాలకు అడిగిన వెంటనే స్పందించి 2 క్వింటాల బియ్యం అందజేసిన వారికి వారి కుటుంబానికి అల్లా ఆశీర్వాదంతో పాటు వారు చేసే ప్రతి పనిలో ఆ అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎండి అమీర్ పాషా, నాయబ్ సదర్ షేక్ ఇసుబ్, ఎండి యాకుబ్ పాషా, సభ్యులు ఎండి సైదులు, ఎండి యాకూబ్ పాషా, ఎండి మహమ్మద్,ఎండి అజారుద్దీన్,షేక్ భాషా మియా,షేక్ మహబెల్లి, ముజాఫర్ లు ఎస్కే అన్వర్,షేక్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్ట్ చేసిన ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్స్

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 12**



మహబూబాబాద్ జిల్లా భూమి కొలతలు రికార్డులు కార్యాలయంలో పనిచేయుటకు ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్స్ శిక్షణ తరగతులు పూర్తిచేసుకుని మహబూబాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయం, అడిషనల్ డైరెక్టర్ (ఏడి) నరసింహమూర్తి సార్ కార్యాలయం నందు తమ జైనింగ్ ఆర్డర్ కాపీ, శిక్షణ అనంతరం రిపోర్ట్ చేయడం జరిగింది. ఏ. డి నరసింహమూర్తి, మండల తహసీల్దార్ రాజేశ్వర్ రావు, సర్వేయర్ లక్ష్మణ్, గిర్ధవారి రహీం, మరియు లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 12**



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం,దామరవంచ గ్రామంలో కీ?శే? సనూప చంద్రయ్య అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు... ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహబుబాబాద్ మెడికల్ కళాశాల హాస్టల్ భవనాలను ప్రారంభించారు

- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు
- ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ను ధర్నా




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 12**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ కళాశాల విద్యార్థుల హాస్టల్ భవనాలు ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ముందు ధర్నా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంగా మెడికల్ కళాశాల ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్న, విద్యార్థులకు కానీ హాస్టల్లో ఏర్పాటు చేయలేదని విమర్శించారు. దాంతోపాటు ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ లో ఉంటున్న 62 మంది మెడికో విద్యార్థులను అకారణంగా ఇంటికి పంపివేశారని అన్నారు..హాస్టల్ నిర్మాణాలు పూర్తి అయన ప్రారంబించడం ఏంటి అని ప్రశ్నించారు...మెడికల్ కళాశాల భవనం సమస్యల వలయంగా మారిందని మండిపడ్డారు..కావున తక్షణమే జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ స్పదించాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాద్యాక్షులు బానోత్ సింహద్రి, ఎస్.ఏఫ్.ఐ పట్టణ అధ్యక్షు, కార్యదర్శులు భాషాపాక పవన్,గుండ్ల రాకేష్ పట్టణ నాయకులు మహేష్,వినోద్,ప్రవీణ్,యాకన్న ,ప్రమోద్,నరేష్ తదితరులు పాల్గొన్నారు

# కూల్చిన నిరుపేదల ఇళ్లను తిరిగి కట్టించాలి ఇంద్రమ్మ ఇల్లు

## తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దవ వసంత్ సురేష్.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**

అభివృద్ధి ముసుగులో అన్యాయం చేస్తే సహించబోము. కూల్చిన నిరుపేదల ఇళ్లను తిరిగి కట్టించాలి. డబుల్ బెడ్ రూం ఇళ్లలో మౌలిక వసతులు కల్పించాలి. జగిత్యాల అర్బన్.మున్సిపాలిటీ. కు చెందిన నూకపల్లి డబుల్ బెడ్ రూం కాలనీని బీఆర్ఏస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కలిసి సందర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. నూకపెల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ 2భక్ లో ఉంటున్న నివసితులు దోమలు, పాములు, తెలు, వీధి దీపాలు, మురుగు కాలువల సమస్యల గురుంచి ఏకరువు పెట్టారు సందర్భంగా మాట్లాడుతూ సంబంధిత అధికారుల తో, మునిసిపల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వారం రోజుల తర్వాత మళ్ళీ వస్తామని లేకపోతె ధర్నా నిర్వహిస్తామని తెలిపారు గతంలో మంజూరైె ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు కొంత బెస్మెంట్, లెంటల్ లెవెల్, స్లాబ్ లెవెల్ వరకు





నిర్మించుకున్న వాటిని ఇటీవల తొలగించిన వాటిని అట్టి లబ్ధిదారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి లబ్ధిదారులతో చర్చించి వెంటనే వారికి ఇంటి స్థలాలు, నిర్మాణానికి డబ్బులు లేదా 2భక్ లో ఖాళీగా ఉన్న వాటిలో ఇవ్వాలని బి ఆర్ యస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు .కేసీఆర్ గారు అప్పటి ఐటీ మినిష్టర్ కేటీఆర్. అప్పటి ఎంపీ కవితక్క సహకారం తో మంజూరైన 4500 2భక్ ఇళ్ళ వద్ద మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఇన్ని కోట్లు తెచ్చినం, అన్ని కోట్లు తెచ్చినం చెప్తున్నారు కానీ సమస్యలు అలానే ఉన్నాయి. వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు 2భక్ లబ్ధిదారులు కేసీఆర్ గుర్తుకు తెచ్చుకొని మళ్ళీ ఎన్నికల్లో కేసీఆర్ గారిని గెలిపించుకుంటామని ముక్త కంఠం తో తెలియజేశారు. కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివాకేసరి బాబు,సమిండ్ల వాణి శ్రీనివాస్,జగిత్యాల రూరల్ అధ్యక్షులు ఆయిల్నేని ఆనంద్ రావు, జగిత్యాల అర్బన్ అధ్యక్షులు తుమ్మ గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు వొల్లెం మల్లేశం, జగిత్యాల అర్బన్ జడ్పీటీసీ సంగెపు మహేష్ నాయకులు శీలం ప్రవీణ్,కమలాకర్ రావు మజాహిర్ రిజ్వాన్, నక్క గంగాధర్, గాజుల శ్రీనివాస్, గందే అనురాధ,రాజేందర్ ,నీలి ప్రతాప్,ప్రణయ్ భగవాన్ బాలే చందు మోహన్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం డబ్బులు కోసం దారుణంగా కొట్టుకున్న మహిళలు.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**



మహాలక్ష్మి పథకం కింద రూ.2500 ఇస్తున్నారంటూ పుకార్లు.. దారుణంగా కొట్టుకున్న మహిళలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసులో మహాలక్ష్మి పథకం కింద రూ.2,500 జమ చేస్తున్నారంటూ పుకార్లు ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంకులో అకౌంట్ ఉంటేనే వస్తుందని వదంతులు రావడంతో ఆధార్ కార్డులు పట్టుకొని పోస్టాఫీసు ముందు బారులు తీరిన మహిళలు క్రమంలో తోపులాట చేసుకొని దారుణంగా కొట్టుకున్న మహిళలు

# క్రీడల విభాగంలో వికలాంగులను ప్రోత్సహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 12**



కూకట్పల్లి బాలాజీ నగర్ పరిధిలో పారాస్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో సోమవారం నాడు వికలాంగుల క్రీడల విభాగంలో కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారిని అభినందించారు ఇందులో రన్నింగ్ లో పవన్ కళ్యాణ్ సిల్వర్ మెడల్ ..ప్రేమ్ కుమార్ కాంస్య పథకం అలాగే %u%37 విభాగంలో సురేందర్ కాంస్య పథకం..టి20 విభాగంలో కె .ఆశిష్ కాంస్య పథకం సాధించడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికలాంగుల అయినప్పటికీ మనోధైర్యంతో ముందుకెళ్లి అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం ఆనందించదగ్గ విషయమని.. తల్లిదండ్రులు కూడా క్రీడల విభాగంలో పిల్లల్ని ప్రోత్సహిస్తే దేశానికి మంచి పేరు తీసుకువస్తారని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఇప్పటికే కూకట్పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో క్రీడలకు సంబంధించి షటిల్ కోర్టులు, ఇండోర్ స్టేడియంలు ఇలా ఏర్పాట్లు చేశామని వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్మిక మీటింగ్ మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**

మంచిర్యాల జిల్లా లో మందమర్రి బి1 ఆఫీస్ లో చెన్నూరు నియోజక వర్గ అధికారులతో కలసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి పథకాల పురోగతి పై రివ్యూ మీటింగ్ నిర్వహించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి. ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, రోడ్లు డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పై పంచాయతీ రాజ్,మున్సిపల్,రెవిన్యూ అధికారులతో రివ్యూ మీటింగ్. తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదు విద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన వెంటనే 10 వేల టీచర్స్ పోస్టులు భర్తీచేశాం నియోజకవర్గంలో 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో తీసుకువచ్చాం ప్రభుత్వ పాఠశాలలు ,కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్



బాగుందని ఆకా డామిక్ ఇయర్లో 70 శాతం అడ్మిషన్లు పెరిగింది సింగరేణి సంస్థలో కొత్త గనులు కొత్త ఉద్యోగాలు తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది కొత్త గనుల టెండర్ లో సింగరేణి సంస్థ టెండర్ లో పాల్గొనే లా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా చర్యలు చేపడుతున్నాం బీహార్ లో ఒక్కొక్క నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు నమోదు అయ్యాయని రాహుల్ గాంధీ మీడియా ముందు ప్రవేశపెట్టారు ఎలక్షన్ కు సంబంధించిన ఓటర్ జాబితాను ఇవ్వమని ఎలక్షన్ కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే ఎలక్షన్ కమిషన్ డేటా డిలీట్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉంది తెలంగాణ ప్రజల సొంతింటి కల ఆకాంక్షను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తున్నాం చెన్నూరులో 3800 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం చెన్నూరు నియోజక వర్గ ప్రజలకు తాగి నీటి కష్టాలను తీర్చేందుకు 100 కోట్లతో అమృత్ స్కీమ్ పనులు కొనసాగుతున్నాయి. చెన్నూరు నియోజక వర్గంలో ఇసుక మాఫియా,భూదందాలకు చెక్ పెట్టినం లక్ష కోట్ల తో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమీషన్ లకే పరిమితమైంది. కానీ అవే లక్ష కోట్లతో తెలంగాణలోని నీరు పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు వచ్చేవి కేవలం కమిషన్ల కోసమే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టింది దేశంలో ఎన్నికల సరళినీ ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో కొనసాగించాలని ఎన్నిల కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే బిజెపి తప్పు పడుతుంది ఈవీఎం మిషన్లు ఎన్నికల సమయంలో హ్యాక్ అవుతున్నాయి. న్నికల ఓటింగ్ ప్రక్రియలో అవకతవకలకు తావులేకుండా బ్యాలెట్ పద్ధతి నీ ప్రవేశ పెట్టాలని అన్ని పార్టీలు కోరుతున్నాయి.

# భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.12) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీగా అభివృద్ధి చెందుతుందని,అధికారులు ఎలాంటి అలసత్వం వహించకుండా ఎప్పటికప్పుడు చూడాలని జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ ను ఆదేశించారు.పనుల్లో నాణ్యత లోపం ఉంటే సహించేది లేదని,ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు.రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత డాక్టర్లపై ఉందని అన్నారు.ప్రవేట్ వ్యక్తులు ఏరియా ఆసుపత్రి ముందు ఉన్న ఆసుపత్రుల్లో వైద్యం చేయించడానికి తీసుకెళుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు.రోగులను ప్రవేట్ ఆసుపత్రికి తరలించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ముందు తరాలకు ఉపయోగపడే విధంగా భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రి ఉండాలని అన్నారు.జిల్లా ఆసుపత్రిలో ప్రధానమైన సమస్యను వెంటనే పరిష్కరించాలి.రోగులకు అన్ని రకాల



వైద్య సేవలు అందే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే వారికి భరోసాని కల్పించడం వైద్యుల పని.ప్రవేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తే సహించేది లేదు.ప్రైవేట్ ఆసుపత్రిలోకి వెళ్లి డబ్బులు అన్ని ఖర్చుపెట్టిన తరువాత అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లమని చెప్తారు.జిల్లా ప్రజలకు భరోసాను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.జిల్లా కేంద్ర ఆస్పత్రిలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లా కేంద్ర ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య పరికరాలు ఉన్నాయి.ముఖ్యమైన కొన్ని పరికరాలను త్వరలోనే జిల్లా కేంద్ర ఆస్పత్రిలో తీసుకురావడం జరుగుతుంది.గతంలో ఈ ఆసుపత్రికి వచ్చిన రోగులను హైదరాబాద్ లేదా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించేవారు.ఇప్పుడు అన్ని రకాల వైద్య సేవలు ఇక్కడ అందించడం జరుగుతుంది.సాధారణ ప్రసవాలకు వైద్యులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

# ఆరోగ్యకరమైన పిల్లలు ఆరోగ్యకరమైన దేశం" డాక్టర్ మురళి నాయక్ శాసనసభ్యులు,

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ , ఆగస్ట్.12**

మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ముఖ్య అతిదిగా సోమవారం దామరవంచ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత, సంక్షేమం కోసం అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా గిరిజన గ్రామాలలో, జాతీయ నిర్మూలన కార్యక్రమం ద్వారా నిర్దిష్ట వ్యాధులను పూర్తిగా నిర్మూలించడం, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపు, ముందస్తు నిరోధక చర్యలను విస్తృతంగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు అందరూ చురుకుగా పాల్గొనాలని





పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మాట్లాడుతూ,ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లో పిల్లలందరూ, పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోలు మాత్రలు ఇవ్వబడతాయని, ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల పిల్లలకు సగం ఆల్బెండజోల్ మాత్రలు చూర్ణం చేసి అందించాలని, రెండు నుంచి మూడు సంవత్సరాల వయసున్న పిల్లలకు మాత్రమే చూర్ణం చేసి పరిశుభ్రమైన త్రాగునీటితో అందించాలని, మూడు సంవత్సరాలు కంటే ఎక్కువ వయసు ఉన్న పిల్లలు ఆల్బెండజోళ్ళు మాత్రమే సరిగ్గా నమిలి పరిశుభ్రమైన త్రాగునీటితో మింగాలని, ఆల్బెండజోల్ మాత్రమే ఇంటికి ఇవ్వరాదని పేర్కొన జరిగింది. ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవడం వల్ల, పోషకాహార లోపం అధిగమించవచ్చని, రక్తహీనత భారం తగ్గుతుందని, కడుపునొప్పి, వికారం, వాంతులు విరోచనాలు, తగ్గించుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం,స్థానిక వైద్యాధికారి డాక్టర్ యమునా, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ప్రిన్సిపల్ రమేష్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సూపర్వైజర్ కేఎల్ఎన్ స్వామి, గోపీచంద్, లో కియా, హెల్త్ అసిస్టెంట్ సర్దార్, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం.

**జన సముద్రం న్యూస్ 11 ఆగస్టు మండలం బిజీనపల్లి**



బిజీనాపల్లి మండల కేంద్రానికి చెందిన ఐలమోని మలేష్ , 11/8/2025 మధ్యాహ్నం అనారోగ్యం వల్ల మరణించడం జరిగింది బాధిత కుటుంబాని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన మండల్ మాజీ రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేష్ రెడ్డి ,మరియు మాజీ ఎంపి టిసి చీర్ణం బాలస్వామి మండల్ మైనార్టీ నాయకులు ఎండీ గఫూర్ మరియు బిఆర్ యస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మంగలి కృష్ణయ్య ,సాకాలి శ్రీను మహమ్మద్ ఇస్మాయిల్ టౌన్ యూత్ అధ్యక్షులు బేక్కరి శివ, మరియు మంగి కురపయ్య మండల్ మైనార్టీ యూత్ నాయకుడు మహమ్మద్ ఆరిఫ్ జి లక్ష్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

- **జాతియాబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. సోమవారం. బీజేపీ ఆధ్వర్యంలో అమనగల్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, తదితరులు



హాజరై మాట్లాడారు. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ముఖ్యంగా వితంతువులకు, వికలాంగులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు, నేత, గీత కార్మికులకు పెంచుతామన్న ఆసరా పింఛన్లు వెంటనే అందించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహసీల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కండె హరిప్రసాద్, బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు విక్రం రెడ్డి. శ్రీనివాస్. మున్సిపల్ మాజి చైర్మన్ రాంపాల్ నాయక్. కౌన్సిల్ సభ్యుల్ చెక్కల లక్ష్మణ్ .సింగం సీనయ్య. అసెంబ్లి కో కన్వీనర్.గోరటి నర్సింహ్మా. కౌన్సిలర్స్. మాజి అధ్యక్షులు.బిజెపి సినియర్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



యాదాద్రి భువనగిరిజిల్లా ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీగా అభివృద్ధి చెందుతుందని, అధికారులు ఎలాంటి అలసత్వం వహించకుండా ఎప్పటికప్పుడు చూడాలని జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ ను ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపం ఉంటే సహించేది లేదని ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత డాక్టర్లపై ఉందని అన్నారు. ప్రవేట్ వ్యక్తులు ఏరియా ఆసుపత్రి ముందు ఉన్న ఆసుపత్రుల్లో వైద్యం చేయించడానికి తీసుకెళుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. రోగులను ప్రవేట్ ఆసుపత్రికి తరలించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.. ముందు తరాలకు ఉపయోగపడే విధంగా భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రి ఉండాలని అన్నారు.. జిల్లా ఆసుపత్రిలో ప్రధానమైన సమస్యను వెంటనే పరిష్కరించాలి. రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే వారికి భరోసాని కల్పించడం వైద్యుల పని.. ప్రవేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తే సహించేది లేదు.. ప్రైవేట్ ఆసుపత్రిలోకి వెళ్లి డబ్బులు అన్ని ఖర్చుపెట్టిన తరువాత అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లమని చెప్తారు. జిల్లా ప్రజలకు భరోసాను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య పరికరాలు ఉన్నాయి.. ముఖ్యమైన కొన్ని పరికరాలను త్వరలోనే జిల్లా కేంద్ర ఆస్పత్రిలో తీసుకురావడం జరుగుతుంది. గతంలో ఈ ఆసుపత్రికి వచ్చిన రోగులను హైదరాబాద్ లేదా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించేవారు.. ఇప్పుడు అన్ని రకాల వైద్య సేవలు ఇక్కడ అందించడం జరుగుతుంది.. సాధారణ ప్రసవాలకు వైద్యులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

# సభ్యత్వ నమోదుతో పల్లె పల్లెనా యాదవులలో రాజకీయ చైతన్యం తీసుకొస్తాం.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**



యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేసి పల్లె పల్లెనా యాదవులలో రాజకీయ చైతన్యం తీసుకొస్తామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. కథలాపూర్ మండలం పోసాని పేట్ గ్రామంలో జరిగిన యాదవ సంఘ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డు బాలు యాదవ్ జెల్లా వేణు యాదవ్ , అరికంటి సాగర్ యాదవ్, బర్ల మధు యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు అనంతరం పోసాని పేట్ గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 26 మంది సభ్యత్వం తీసుకోగ వారికి ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ కార్యక్రమంలో పోసానిపేట్ గ్రామ యాదవ సంఘ పెద్ద మనుషులు, సభ్యులు వంగ చిన్న గంగ మల్లయ్య, సంపతి రమేష్,కుంభం రాజేందర్,కుంభం మనోజ్,కుంభం మహేష్,కుంభం శ్రీనివాస్,సంపతి లింగయ్య,బీస పాపయ్య,కుంభం మధు, సంపతి మధు తదితరులు పాల్గొన్నారు

# నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వాడాలి

- **జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన**

**జన సముద్రం న్యూస్ 11 ఆగస్టు మండలం బిజినేపల్లి గ్రామం పాలెం**



11 /8/2025 వ తారీకు అనగా (సోమవారం) రోజున జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పునస్కరించుకొని బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఎస్వీ ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు గ్రామంలోని అన్ని పాఠశాలల యందు ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసుగల బాలబాలికలు ప్రతి ఒక్కరూ 11 /8/2025 వ తారీఖున ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రామ్స్ సంవత్సరానికి అనగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య ఆరోగ్యశాఖ తరపున ఇచ్చే టాబ్లెట్స్ వాడినట్లయితే నులిపురుగుల నుండి వచ్చే వేదల పట్ల రక్షణ పొందవచ్చు అని సూచించారు నులిపురుగులు రాకుండా ఉండాలంటే కూరగాయలు పండ్లు శుభ్రంగా కడిగిన తర్వాత పూజించాలి. ఆరుబయట మలవిసర్జన చేయవద్దు పాదరక్షలు లేకుండ తిరగరాదు గోళ్లు వారానికి ఒకసారి కత్తిరించుకోవాలి భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత ప్రతి ఒక్కరూ చేతులు శుభ్రంగా కడుక్కోవాలి నులిపురుగులు ఉన్న విద్యార్థిని విద్యార్థులు బలహీనంగా ఉంటారు రక్తహీనత ఉంటుంది అప్పుడప్పుడు కడుపులో నొప్పి వస్తుంది నీరసంగా ఉంటారు మలద్వారం దగ్గర దురద ఉంటుంది ఆకలి మందగిస్తుంది పై లక్షణాలు ఉన్న విద్యార్థినిలు నులిపురుగుల నుండి ఆరోగ్య శాఖ వారు అందించే టాబ్లెట్లు వాడి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో ఏఎన్ఎం గజవర్దనమ్మ ఆశా వర్కర్లు పార్వతి జయమ్మ వరలక్ష్మి షమీం విజయ లీల మరియు పాఠశాల కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది

# అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

- **బాలయ్యపల్లిలో పంచాయతీ కోసం స్థల పరిశీలన**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 11**



మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లిలో నూతనంగా నిర్మించతలపెట్టిన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అలాగే గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. చేపట్టిన పలు పనుల ప్రగతిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములైనప్పుడే శీఘ్రగతిని ప్రగతి సాధించవచ్చన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము, రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు గోదారి చిట్టిబాబు, పెంట వినోద్ కుమార్, కాసర్ల సంపత్, రొద్ద సాగర్ తోపాటు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్ లోపు మహిళా కాంగ్రెస్ కమిటీలన్నీ పూర్తి చేయాలి. నీలం పద్మ

- **స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ నేతలు పనిచేయాలి.**
- **జిల్లాలోమహిళా కాంగ్రెస్ నేతల సమావేశం.**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సోమవారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ దివ్య విచేయడం జరిగింది. నీలం పద్మ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు గారి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి మరియు మండల .గ్రామ బ్లాక్. బూత్ కమి .కమటీలు వేయాలని పూర్తిస్థాయిలో కార్యవర్గం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళకు వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం కొత్తగా పది లక్షలకు పైగా రేషన్ కార్డులు అందజేయడంతో పాటు సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న విషయాన్ని గర్వంగా ప్రచారం చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా కష్టపడాలని కోరారు అదేవిధంగా జనాభాలో సగభాగం ఉన్న మహిళలు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని స్థానిక సంస్థలలో 50% మహిళా ప్రతినిధులు ఉన్నట్లుగా శాసనసభలో మరియు పార్లమెంటులో 30% శాతం మహిళ సభ్యులు ఉండేటట్లు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని కోరారు జిల్లాలో నామినేట్ పదవుల్లో 50% పదవులు మహిళలకు కేటాయించాలని మహిళా కాంగ్రెస్లో కష్టపడ్డ మహిళా నేతలను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికలలో టికెట్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తా నని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో జిల్లా జనరల్ సెక్రెటరీ కవిత వనజ రెడ్డి .జయ .బ్లాక్ అధ్యక్షులు స్వరూప రాణి మాధవి మండల అధ్యక్షులు సమావేశంలో జిల్లా పి రజిత దీప ఎన్ రేణుక. స్వాతి అనిత చింతకిది రేణుక భానుమతి జ్యోతి మండల కమిటీలు బ్లాక్ కమిటీలు పట్టణ కమిటీలు బూత్ కమిటీల మెంబర్స్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ మున్సిపల్ లో డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఎస్ హెచ్ ఓ బాలస్వామి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.12) జనసముద్రం న్యూస్**




ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ హెచ్ ఓ బాలస్వామి ఆధ్వర్యంలో డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం,నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ బాల స్వామి మాట్లాడుతూ యువకులు డ్రగ్స్ కి దూరంగా ఉండేలా తల్లితండ్రులు వారి పిల్లను గమనించాలని అన్నారు. మాదకద్రవ్యాలు గంజాయి హెరాయిన్ నల్లమందు ధూమపానం వీటిని మారకద్రవ్యాలు అంటారు.మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే కొన్ని పదార్థాలు వీటిని ప్రపంచమంతా డ్రగ్స్ అని వ్యవహరిస్తారు.మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదకరమైన వ్యసనము ఈ నాటి యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గాలలో నడిపిస్తున్న దురాలవాట్లలో మాదకద్రవం ప్రమాదకరమైనది.కావున యువత ఆకర్షితులు కాకుండా ఉండడానికి తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు మరక ద్రవాలకు దూరంగా ఉండేలా చూడాలని,ఇలాంటి వ్యసనాలకు అలవాటు పడినవారు మళ్ళీ మామూలు మనిషిని చేయడం చాలా కష్టమైన పని,వీరిని డ్రగ్ అడిక్షన్ కేంద్రాలు మానసిక వైద్యుల ద్వారా చికిత్స చేసి కాపాడుకోవచ్చు.కావున యువత డాగ్స్ కు దూరంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మధురానగర్ లో పోలీసుల కార్డన్ సెర్చ్ ఆపరేషన్

- **సరైన ధ్రువపత్రాలు లేని 94 వాహనాల స్వాధీనం**

**జనసముద్రం న్యూస్ ఆగస్టు12 కరీంనగర్ జిల్లా గంగాధర**




గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని మధురానగర్ ప్రాంతంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సోమవారం రోజున ఉదయం 4:30 ని" నుండి 7:30 ని" వరకు గంగాధర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విస్తృతంగా కార్డన్ %e% సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది.ఈ ఆపరేషన్‌లో పాత నేరస్థులు అద్దె ఇళ్లలో నివసిస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీల్లో సరైన ధృవపత్రాలు లేని 94 వాహనాలు స్వాధీనం చేయబడ్డాయి. వీటిలో 91మోటార్ సైకిళ్ళు, 1ఆటోరిక్షా, 1కారు, 1ట్రాక్టర్ వాహనాలు ఉన్నాయి కార్డన్ సెర్చ్ అనంతరం మధురానగర్ చౌరస్తాలో "కమ్యూనిటీ కనెక్ట్" సమావేశం ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు సైబర్ నేరాలు మరియు వాటి నివారణ మార్గాలపై పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే, నేరం జరిగిన గంటలోపే 1930 నంబర్ కు ఫోన్ చేసి, దొంగిలించబడిన సొమ్మును ఫ్రీజ్ చేయించుకోవచ్చని తెలియజేశారు.మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా, అమ్మకం, వినియోగం చట్టపరంగా నేరమని స్పష్టం చేసి, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. షీ టీమ్ సీఐ శ్రీలత మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న మోసాలపై విద్యార్థినులకు చైతన్యం కల్పించారు. ఏసీపీ వాయిస్ కరీంనగర్ రూరల్ ఇంచార్జ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ .వెంకటస్వామి మాట్లాడుతూ చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డ్రంక్%e%డ్రైవ్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష ఉంటుంది మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ఈ సందర్భంగా డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం స్థానిక ప్రజల చే ప్రతిజ్ఞ చేయడం జరిగింది. "%ఖఃం చీశ్ శీ ఱఱబఱం్ణ%" పోస్టర్‌ను ఏసీపీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సీఐ ప్రదీప్‌కుమార్ , సీఐ శ్రీలత, సీఐ బి. కోటేశ్వరరావు, సీఐ బి. సధన్‌కుమార్, సీఐ కె. సంజీవ్, గంగాధర ఎస్ఐ బి. వంశీకృష్ణ, ఎస్ఐ జి. నరేందర్ రెడ్డి, ఎస్ ఐ అంటి నార్కోటిక్ బ్యూరో వి.పుల్లయ్య, ఎస్ఐ కె. రాజు, ఎస్ఐ సాయికృష్ణ, ఎస్ఐ సయ్యద్ అన్వర్, ఎస్ఐ పి. లక్ష్మారెడ్డి, ఎస్ఐ టి. నరేష్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చందుపట్ల ధర్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొమ్మిడి మహిపాల్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.12) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ రైతు సొసైటీ బ్యాంక్ డైరెక్టర్,సీనియర్ నాయకులు చందుపట్ల ధర్మారెడ్డిని ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బిఆర్ఎస్ పార్టీ రాజీనామా గురించి మరియు భారతీయ జనతా పార్టీతో కలిసి నడవాలని ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి అన్నారు.రాష్ట్ర భవిష్యత్ బీజేపీతోనే సాధ్యమవుతుందని అన్నారు.రాష్ట్రంలో రోజు రోజుకు బిజెపికి విశేషం ఆదరణ పెరిగిందని,రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం పాత్ర ఉందని,పార్టీలకు అతీతంగా మోదీ ప్రభుత్వం అభివృద్ధికి సహకరించిందని చెప్పారు.సబ్ కా సాత్..సబ్ కా వికాస్..సబ్ కా విశ్వాస్ నినాదంతో ముందుకు నడవాలని బీజేపీలోకి రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాయ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో సమస్య తెలిపేందుకు వచ్చిన దివ్యగుడిని రాజు గంగారాం పై దౌర్జన్యం కానిస్టేబుల్.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**



జగిత్యాల కలెక్టరేట్ లో అమానవీయ ఘటన ప్రజావాణిలో సమస్య తెలిపేందుకు వచ్చిన దివ్యాంగుడిని ఈడ్చుకెళ్లిన కానిస్టేబుల్ గత కొన్ని ఏండ్లుగా ఇంటి సమస్య పరిష్కారం కోసం పోరాడుతున్న దివ్యాంగుడు రాజు గంగారాం కలెక్టర్ వస్తున్నారని ఈడ్చుకెళ్లిన సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్ దివ్యాంగుడిని చూసి చూడనట్టు వ్యవహరించిన కలెక్టర్ సత్య ప్రసాద్ మల్లాపూర్ మండలం ముత్యంపేటకు చెందిన దివ్యాంగ బాధితుడు రాజు గంగారాం

# చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

- కరపత్రం విడుదల -పల్లగొర్ల మోదీరాందేవ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.12) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**
ఓబీసీ సమస్యల పైన ఆగస్టు 18 19 న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,భువనగిరి పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అభివాదం చేశారు.బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపి ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో బీసీ సమస్యల పరిష్కారం కోసం జాతీయ సెమినార్,జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి తరలిరావాలని అన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ,ఎస్టీ,బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని



దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని,సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులలో ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని,రానున్న బడ్జెట్లో బీసీలకు రెండు లక్షల కోట్లు కేటాయించాలని అలాగే విద్యారంగానికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని,దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని,గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని,బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని, ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని, బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నారు.ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు.బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు.బీసీలకు రాను ఎన్నికల్లో 42% జీవో తీసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని,సంక్షేమాష్టలకు సొంత భవనాలు నిర్మించాలని, మెస్చార్జులు 3,000లకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ఢిల్లీలో సవతి తల్లి ప్రేమతో ధర్నా చేస్తున్ననారు.బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ లేకుండా ఎన్నికల నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని అగ్నిగుండం చేసుకొని హెచ్చరించారు.ఈ సమావేశంలో సంపత్, మంజుల, శిరీష గౌడ్, ఉమా రెడ్డి, స్నేహ,రమాదేవి,ఉదయ్ శ్రీ,మానస, ప్రత్యూష,విగ్నేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో తిరంగా ర్యాలీ

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.12) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సూచన మేరకు మున్సిపల్ యువమోర్చ అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి మరియు యువమోర్చ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్రలో బాగంగా కోండాపూర్ కరసేవకుల స్థూపం నుండి ర్యాలీగా



కోనసాగడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కోమ్మిడి శోభా రెడ్డి,మాజీ అధ్యక్షులు హనుమాన్,ప్రధాన కార్యదర్శి చెల్లక శ్రీధర్,మంగు రాధికా, ఉపాధ్యక్షులు రామతీర్థ, కోశాధికారి నరేష్ ముదిరాజ్ మరియు సినియర్ నాయకులు కొమ్మిడి దామోదర్ రెడ్డి,కళ్లెం రవికాంత్ రెడ్డి,కొంతం లక్ష్మా రెడ్డి,కారాసేవకులు తాళ్లం కోటేశ్వరరావు, యువమోర్చ నాయకులు సురెందర్,అనిల్ గౌడ్,మడిపడిగా అంజయ్య,ఆనంద్, మహిళా మోర్చ మాధవి,మమతా శర్మ,స్థానిక బూత్ అధ్యక్షులు కిరణ్ కుమార్,శ్రీహరి,యువజన సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు, సంస్కృతి ఇంజనీరింగ్ కాలజీ స్టాఫ్,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బీపీ నాయక్

**బోనకల్, మధిర నియోజవర్గం, ఖమ్మం జిల్లా జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 12:**
మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు సోదరుడు పిల్లలమర్రి వెంకటనారాయణ మరణంపై రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ సంతాపం తెలిపారు. వెంకటనారాయణ ముష్టికుంట గ్రామంలో మరణించారని తెలిసి, బీపీ నాయక్ వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెంకటనారాయణ కాంగ్రెస్ పార్టీకి నిబద్ధమైన వీరాభిమాని అని, పార్టీ శ్రేయస్సును ఎల్లవేళలా కోరుకునే వ్యక్తి అని, చివరిసారిగా కూడా వంగవీడు భట్టి విక్రమార్క పర్యటన వివరాలను అడిగి తెలుసుకున్నారని కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. ఇలాంటి పార్టీ శ్రేయోభిలాషిని కోల్పోవడం బాధాకరమని, వారి



కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాగేశ్వరరావు ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యంతో ఉండాలని భరోసా ఇచ్చారు. అనంతరం రాష్ట్ర బీజేపీ నాయకులు బోళ్ళ బిక్షపతి తండ్రి బోళ్ళ చిన్న లక్ష్మయ్య యాదవ్ 11వ రోజు దశదినకర్మ కార్యక్రమం ముష్టికుంట్ల గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన బోళ్ళ బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బీపీ నాయక్, చిన్న లక్ష్మయ్య యాదవ్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.ˇరామర్శలో బోనకల్ శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాస్ గౌడ్, బోనకల్ గ్రామ శాఖా ప్రధాన కార్యదర్శి గుగులోతు వేణుగోపాల్, యువ నాయకులు మోర్ల వంశీ, చవల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో స్నేహితున్ని హత్య చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 12**
మహాబూబాబాద్ జిల్లా వివరాలను వెల్లడించిన డి.ఎస్.పి తిరుపతిరావు వివరాలు : మహబూబాబాద్ పట్టణంలోని భూపతన్న కాలనీకి చెందిన నేరస్తుడు అయిన సంపతు శ్రీను తండ్రి పేరు రామస్వామి, వయస్సు: 40 సంవత్సరాలు, కులం: మాల, వృత్తి: సుతారి మేస్త్రి, నివాసం భూపతన్న కాలనీ, తన స్నేహితుడైన మృతుడు తూళ్ల ప్రభాకర్ తండ్రి పేరు పీరయ్య వవయసు: 30 సం, కులం: మాదిగ, నివాసం లెనిన్ నగర్ కాలనీ, మహబూబాబాద్ : సమాచారం ప్రకారం తుళ్ల ప్రభాకర్ మరియు సంపత్ శ్రీను ఇద్దరు కూడా స్నేహితులు వీరిద్దరూ ఎలాంటి బాధ్యత లేకుండా అప్పుడప్పుడు పనులు చేస్తూ వచ్చిన డబ్బులతో జులై గా తిరుగుతూ మద్యం తాగి తాగి దానికి బానిస అయ్యారు మరియు లెనిన్ నగర్ లోని ఇంట్లో ఉండేవారు. 03/08/2025 రోజున రాత్రి సుమారు 10.30 గంటలకు మృతుడు ప్రభాకర్ తన ఇంటి ముందు మద్యం తగుతుండగా, అప్పటికే మద్యం సేవించి ఉన్న నిందితుడు అక్కడికి చేరుకొని మద్యం ఎందుకు తాగుతున్నావ్ అని అడిగితే "నువ్వేంది నాకు





చెప్పేది" అని బూతుమాటలు తిట్టగా, నిందితుడు కూడా అతన్ని బూతులు తిట్టినాడు. ఇలా మాట మాట పెరిగి నిందితుడు నీ ప్రభాకర్ నా ఇంట్లోకి రాకు ఇక్కడినుంచి వెళ్ళిపో అని అనగా" మళ్ళీ ఇరువురు గొడవ పెట్టుకోగా దాంతో నిందితునికి కోపం వచ్చి పక్కన రేకుల ఇంటి పక్కన ఉన్న కర్రని తీసుకొని క్షణికావేశంతో సి సి రోడ్డు మీద చాపలో కూర్చుని ఉన్న ప్రభాకర్ తలపై గట్టిగా కర్రతో కొట్టగా దాంతో ప్రభాకర్ కింద పడిపోయినాడు. మళ్ళీ అతని తలపై, వెనుక సైడు గట్టిగా రెండు, మూడు దెబ్బలు గట్టిగా కొట్టగా రక్తం మడుగులో ఉన్న ప్రభాకర్ని చూసి భయపడి కర్రను ఎక్కడి నుంచి తెచ్చాడో మళ్ళీ అక్కడే పెట్టేసి , వచ్చి మద్యం మత్తులో అక్కడే ఇంట్లో పడుకున్నాడు. ఉదయం లేచి మత్తు నుంచి తేరుకొని ప్రభాకర్ చనిపోయాడని నిర్ధారించుకొని పోలీసులు పట్టుకుంటారేమో అన్న భయంతో అక్కడి నుండి పుష్ పుల్ ట్రైన్ ఎక్కి, ఖమ్మం పోయి అక్కడే మిల్లులల్లో పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో అక్కడే తిని తాగుతూ ఉండి, ఈ రోజు అనగా తేది: 11.08.2025 గోల్కొండ ట్రైన్ కు మహబూబాబాద్ కు వచ్చి ట్రైన్ దిగి నిందితుడు ఇంటికి వెళ్లామని పోతుంటే అక్కడే పెట్రోలింగ్ చేస్తున్న పోలీసు వాళ్ళను చూసి పారిపోతానికి ప్రయత్నించగా అనుమనం వచ్చి అదుపులోకి తీసుకొని పోలీసులు విచారించగా తూళ్ల ప్రభాకర్ నీ హత్య చేసింది నేనని ఒప్పుకుని మీరు నా వెంట వచ్చినచో నేను తూళ్ల ప్రభాకర్ ను తల పైన కర్రతో కొట్టిన ఘటనకు సంబంధించిన వివరాలను తెలియజేస్తానని చెప్పాడు. హత్యకు ఉపయోగించిన కర్రను లెనిన్ నగర్ లో పోలీసులు స్వాదీనం చేసుకోవడం జరిగింది, నిందితున్ని న్యాయస్థానంలో పొందుపరిస్తామని తెలిపారు.అరెస్ట్: ఇట్టి కేసు లో నిందితున్ని పట్టుకున్న రూరల్ సీఐ సర్వయ్య ని, టౌన్ ఎస్ఐలు ప్రశాంత్ బాబు, శివ, అశోక్, వెంకటేశ్వర్లు మరియు కానిస్టేబుల్స్ రుద్రయ్య, రమేష్ చంద్ర, గౌతమ్, నాగరాజు తదితరులను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ అభినందించారు

# కుందుర్పిలో ఘనంగా అజ్జయ్య స్వామి వేడుకలు...

**కుందుర్పి, ఆగస్టు 12, జనసముద్రం**
మండల కేంద్రమైన కుందుర్పిలో వెలసిన శ్రీ కరే బసవేశ్వర అజ్జయ్య స్వామి జయంతిని పురస్కరించుకుని, వేడుకలను భక్తాదులు, పూజారి ,తిప్పేస్వామి మధ్యన అత్యంత ఘనంగా నిర్వహించారు. సోమవారం అజ్జయ్య స్వామివారికి ప్రీతికరమైన రోజు కాగా. తొలత ఆలయం నుంచి గ్రామ వీధిలు గుండా గ్రామ చివర వెలసిన వ్యవసాయ భావి వద్దకు అంజయ్య స్వామి వారి విగ్రహమును పల్లకిలో అధిష్టింప చేసి పురాళ్ల మోదుతో జల్దీ కార్యక్రమానికి తరలించారు. మహిళల ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రంలో గంగపూజ చేపట్టారు. అనంతరం స్వామివారిని పల్లెకిలో అదిష్టింపచేసి స్వామివారికి వివిధ రకాల పూలమాలతో సుందరంగా అలంకరించి, పురాల



మోదుతో యువకులను నృత్యాలు చేస్తూ గ్రామపురవీధుల గుండా ఊరేగింపు వేళ్ళతూ ఆలయం చేరుకున్నారు. స్థానిక సెమీ వృక్షం వద్ద పూజారి తిప్పేస్వామి ఆధ్వర్యంలో నవగ్రహాల పూజ విశేష పూజా కార్యక్రమాలను చేపట్టారు. అంతకు ముందు స్వామి వారి ఆలయం రంగు రంగుల విద్యుత్ దీపాలతో పచ్చటి తోరణాలతో అలంకరించారు. కన్యపడుచులతో పూర్ణకుంభాలతో ఊరేగింపు కార్యక్రమం ర్యాలీతో రోడ్డు మీదుగా వెళ్లారు. స్వామి వారికి ఎవరైతే భక్తిశ్రద్ధలతో ఏమని స్థితితో పూజిస్తారు, అలాంటి భక్తుల కోరిన కోరికలు తీర్చ కోంగు బంగారంగా అంజయ్య స్వామి విరిజల్లుతున్నాడు. ఆయన సత్యవంతుడు, మహిమాన్వితుడు, అభిషేక ప్రియుడు, స్వామివారిని దుష్టశక్తులను పటాపంచలు చేసే నిజ స్వరూపుడు అజయ్ స్వామి అని భక్తులు స్వామి శరణు శరణు అని కోరి అయన అనుగ్రహం పొందారు. మంగళవారం ఆలయం వద్ద భక్తాదులకు అన్నదాన కార్యక్రమం చేపడతారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి చదువుకు మండల పరిషత్ అధికారుల ఆర్థిక చేయూత

- అధికారులను ప్రత్యేకంగా అభినందించిన శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి,ఆగష్టు 11**
పేద విద్యార్థి చదువుకు అధికారులు ముందుకు వచ్చి ఆర్థిక చేయూతనివ్వడం ఎంతో సంతోషకరమని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం కారంపూడి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ-4 సంకల్పం కార్యక్రమంలో భాగంగా కారంపూడి మండల పరిధిలోని వేపకంపల్లి గ్రామానికి చెందిన బద్రి సాంబశివరావు కుమార్తె సౌమ్యకు ఉన్నత చదువులు నిమిత్తం రూ. 50 వేల



నగదును అధికారులు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా ఆ విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కారంపూడి మండల పరిషత్ కార్యాలయం అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థికి ఆర్థిక చేయూతనివ్వడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ-4 కార్యక్రమం సంకల్పంలో భాగంగా ప్రతి ఒక్కరి భవిష్యత్తులను మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంత కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ సిఎం ను ఆదర్శంగా తీసుకుని ఉన్నవారు.. లేనివారికి ఆర్థిక చేయూత నివ్వాలి అని అయన అన్నారు. అనంతరం మండలపరిషత్ అధికారులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, మండల అధ్యక్షులు గోళ్ళ. సురేష్ యాదవ్, చప్పిడి రాము, మునుగోటి సత్యం, బుసా. రామాంజనేయులు ఉన్నం. లక్ష్మీనారాయణ, బొల్లినేడి. శ్రీనివాసరావు, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, తహసిల్దార్ వెంకటేశ్వర నాయక్, వ్యవసాయ శాఖ అధికారి పోట్ల. నరసింహారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# దుష్టశక్తులకు అరవీర భయంకరుడే వీరభద్రుడు.

# -పరమేశ్వరుని రౌద్ర రూపమే వీరభద్రుడు.

- వీరభద్ర ,చౌడేశ్వరికి విశేష పూజలు.
- భక్తాదులకు తీర్థప్రసాదాలు, అన్నసంతర్పణ...



**కుందుర్పి, ఆగస్టు 12 జనసముద్రం**
దుష్టశక్తుల పట్ల అరవీర భయంకరుడుగా పరమేశ్వరుని జటా జూటిన, రౌద్ర రూపంలో వెలసిన వీరభద్రుడు చీల్చి చెండాడేలా ఆ స్వామివారి వ్యవహరిస్తారు. సోమవారం శ్రావణమాసం సందర్భంగా మూడవ వారం అతి పురాతనమైన ఘన చరిత్ర కలిగిన, అపార ఘన చరిత్ర కలిగిన వీరభద్ర స్వామి ఆలయంలో వీరభద్ర స్వామి, చౌడేశ్వరి దేవత మూర్తి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలత స్వామివారికి సూపర్ లను విశేషంగా అలరించేలా వివిధ రకాల పూలమాలతో శోభాయమానంగా అలంకరించారు. అర్చకుడు వేద పండితుల మంజునాథ ఆధ్వర్యంలో మంత్రోచ్చా నడుమ స్వామివారికి రుద్రాభిషేకం ,కుంకుమార్చన, ఆకు పూజ, గణపతి , పూజ, నాగపూజ, మహా మంగళహారతి కార్యక్రమంలు చేపట్టారు. వీరభద్రునికి ఎదురుగా వెలసిన చౌడేశ్వరి దేవత మూర్తికి విశేష పూజలు చేపట్టారు. అంతకుమునకు ఆలయాన్ని సర్వంగా సుందరంగా పచ్చటి తోరణాలతో అలంకరించారు. అనంతరం భక్తదులకు తీర్థప్రసాదాలను, అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల నుంచి కర్ణాటక నుంచి భక్తాదులు విరివిగా పాల్గొన్నారు.

# పోలవరం జనసేన మండలఅధ్యక్షులు తో ఎమ్మెల్యే చిర్రి

- సమావేశం లో ముఖ్య అతిథులుగాగడ్డమానుగు రవికుమార్

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది**
పోలవరం నియోజకవర్గంలోని జనసేన మండల అధ్యక్షులతో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సోమవారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్షులు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతానికి సంబంధించిన కీలక అంశాలు, ప్రతి మండలంలో జరుగుతున్న పార్టీ కార్యకలాపాల ప్రగతి, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన తక్షణ చర్యలు విస్తృతంగా చర్చించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మండల అధ్యక్షులకు తమ పరిధిలో పార్టీ విస్తరణకు కృషి చేయాలని, గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి



పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను వేగంగా అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, వృద్ధాప్య పెన్షన్ల పెంపు, రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తెచ్చే పనిలో ఉన్నామని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై సమీక్షిస్తూ, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ కృషి చేస్తోందని అన్నారు. ప్రతి మండల అధ్యక్షుడు స్థానిక సమస్యలను క్రమం తప్పకుండా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. సమావేశం చివర్లో మండల అధ్యక్షులు తమ మండలాల్లో ప్రజల నుండి అందిన సమస్యలు, అభ్యర్థనలు వివరించగా, ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ.

- జగద్గురువు శ్రీకృష్ణ భగవాన్ అందరి ఆరాధ్య దైవం.
- శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు టౌన్ సీఐ కరుణాకర్ ఆహ్వానిస్తున్న దృశ్యం.

జనసముద్రం న్యూస్ 11 ఆగస్టు
ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండల కేంద్రంలోనీ జిల్లుల గ్రామవాసి శ్రీ రామోజు సతీష్ చారి మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలోని స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీసభ్యులఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ ఆవరణంలో



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆగస్టు నెల శనివారం 16 వ తేదిన శ్రీకృష్ణుని పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది

అనంతరం మంగళవారం 19వ తేదీన ఊరేగింపు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.
ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ ఆవిష్కరించారు. కమిటీ నిర్వాహకులు సభ్యులు అందరూ కలసి వారిని ముఖ్య అతిథిలుగా రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలను అందించి ఆహ్వానం పలికాము అని సతీష్ చారి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి,సభ్యులు సతీష్ చారి, గోపికృష్ణ, తిరుపతి, సంతోష్, శ్రీదేవి, రాధిక, పాల్గొన్నారు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్

జనసముద్రం న్యూస్ ఆగస్ట్ :11,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :

కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు ప్రగతి మైదానంలో ప్రధాన వేదిక సీటింగ్ అతిథుల వసతులు సక్రమంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని వర్షాకాలం దృష్ట్యా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు వేడుక ప్రాంగణంలో 108 అంబులెన్స్ వైద్య బృందాలను సిద్ధంగా ఉంచి అవసరమైన మందులుప్రథమచికిత్సనదుపాయాలుఅందుబాటు లో ఉంచాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని అలాగే వ్యవసాయం





ఉద్యానవనం పశుసంవర్ధక అటవీ విద్య వైద్యం పంచాయతీరాజ్ ఆర్టీసీ తదితర శాఖల పనితీరును ప్రతిబింబించే స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు ప్రోటోకాల్ ప్రకారం అధికార అతిథులకు ఆహ్వానాలు పంపించడంతో పాటు
జాతీయ పతాకం గౌరవానికి భంగం కలగకుండా అన్ని ఏర్పాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు విద్యార్థుల ద్వారా దేశభక్తి గీతాలు నృత్యాలు నాటికలు నిర్వహించి జాతీయ భావన పెంపొందించాలని కలెక్టర్ సూచించారు ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల పేర్లను నిర్ణీత గడువు లోపు సమర్పించాలన్నారు అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా సాగేందుకు కృషి చేయాలని జిల్లా ప్రజల్లో జాతీయ భావన పెంపొందేలా వేడుకలు నిర్వహించాలన్నది కలెక్టర్ ఆదేశించారు.
ఈ సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన కొత్తగూడెం ఆర్డీవో మధు జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ కి రాజకీయ పార్టీలు సహకరించాలి
## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

జనసముద్రం న్యూస్ ఆగస్ట్:11 ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ తోపాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి వీణగోపాల్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా సవరణలు క్లైములు అభ్యంతరాల పరిష్కారం మరియు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు మార్పు వంటి అంశాలపై తగిన సలహాలు సూచనలు తీసుకుని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు ఆ మేరకు ప్రతినెలా గుర్తింపు



పొందిన వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకుని ఎప్పటికప్పుడుఅవసరమైనచర్యలుతీసుకుంటామన్నా రు రాజకీయ పార్టీ ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అంశాన్ని ఏమైనా ఉంటే వాటిని సమావేశంలో తెలియజేయాలన్నారు ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని అన్నారు ప్రతి బిఎల్ఓ కు ఒక బూత్ స్థాయి ఏజెంట్ను తప్పనిసరిగా నియమించాలని రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు సమయంలో హడావుడి చేయకుండా ముందుగానే పోలింగ్ కేంద్రాలు లో మౌలిక సదుపాయాలు కల్పన కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి వాటిపై లిఖితపూర్వకంగా తెలియజేయాలనితద్వారావాటినిపరిష్కరిస్తామన్నారు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు పొందవచ్చని ఇందుకోసం ఇందుకోసం వారు ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆ దిశగా రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ ఎలక్షన్ సెల్ సూపర్డెంట్లు ముజాహిద్,రంగ ప్రసాద్ భారతీయ జనతా పార్టీ జనతా పార్టీ నోముల రమేష్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ఇండియాఅన్నవరపుసత్యనారాయణ కమ్యూనిస్టు పార్టీఇండియా శ్రీనివాస్ఆమ్ఆఫ్ది పార్టీ రాంబాబు భారతీయ రాష్ట్ర సమితి పార్టీ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
## నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

జనసముద్రం న్యూస్ ఆగస్ట్:11భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

విద్యార్థుల విద్యా ప్రగతికి శారీరక మానసిక ఆరోగ్యం కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం పాల్వంచ బొల్లారిగూడెం మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమమునకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు
కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటేనే చదువులో పూర్తి స్థాయి దృష్టి పెట్టగలరని, అందుకే నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రాధాన్యత వహిస్తోందని తెలిపారు నులిపురుగులు శరీరంలో ఉండటం వలన పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత, ఆకలి తగ్గడం అలసట కడుపు నొప్పి వికారం విరోచనాలు బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని ఇవి వారి శారీరక ఎదుగుదల చదువులో ఏకాగ్రత మానసిక అభివృద్ధిపైప్రతికూల ప్రభావంచూపు తాయని వివరించారు
ఈ సమస్యలను నివారించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంను ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగులను పూర్తిగా నిర్మూలించడంలో రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు
జిల్లా వ్యాప్తంగా1నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3,36,136 మంది పిల్లలు యువతకు



ఈ మాత్రలు అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య ఆరోగ్య శాఖతో పాటు అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖలుప్రైవేట్ పాఠశాలలు కళాశాలలయాజమాన్యా లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు ప్రతి పాఠశాల వసతి గృహం అంగన్వాడీ కేంద్రం కళాశాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు కొత్తగూడెం శాసనసభ్యులుకూనంనేనిసాంబశివరావుమాట్లాడు తూ నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకపోవడంతో పాటు ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని ప్రజలకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు
ఇవ్వాలని1-2 సంవత్సరాల వయసు పిల్లలకు సగం మాత్ర 2-19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర నమిలి మింగేలా చేయాలని సూచించారు ఆగస్టు18వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 19 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరికి మాత్రలు అందించడానికి సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు నులిపురుగులు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన కారణమని వాటి నివారణ ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా చదువులో ప్రతిభ కనబరుస్తారని అన్నారు
కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి సిపిఓ సంజీవరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోధక సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రూ 22 లక్షల గంజాయి పట్టివేత

- ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయి స్వాధీనం
- కారుతో పాటు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి అరెస్టు

జనసముద్రం న్యూస్ ఆగస్ట్:11 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయిని తరలిస్తుండగా ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పట్టుకున్నారు పట్టుకున్న గంజాయి విలువ రూ 22 లక్షలు వరకు ఉంటుందని అంచనా వేశారు.
హైదరాబాద్‌కు చెందిన ఒక అద్దెకారును కిరాయికి తీసుకొని కారులో ఒరిస్సా ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి కారులో 43 కిలోల గంజాయిని తీసుకొని వస్తూ ఉండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్ కు పట్టుబ డ్డాడు సురేందర్ సింగ్ (23) అనే వ్యక్తి రాజ్‌కోట్ రాజస్థాని స్వంత స్వగ్రామం కాని చాల కాలంగా హైదరాబాద్‌లో నివాసముంటున్న సురేందర్ గత కొంత కాలంగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్నాడని విచారణలో వెల్లడయ్యింది



భద్రాచలం ఇసుక స్టాండ్ సమీపంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం టీమ్ ఎస్సై శ్రీధర్‌రావు హెడ్‌కానిస్టేబుళ్లు ఎంఏ ఖరీమ్ జి బాలు కానిస్టేబుళ్లు వెంకట్ సుధీర్ హరిష్ వీరబాబు ఉపేందర్‌లు కలిసి పక్కా సమాచారం మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు
తెలంగాణకు చెందిన కారులో గంజాయిని స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు గంజాయిని పట్టుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎన్‌ఫో ర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి గణేష్ అభినందించారు

# బలభద్రపురం సొసైటీ ప్రెసిడెంట్ గా మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి



జనసముద్రంన్యూస్:బిక్కవోలుఆగస్టు11:

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ వ్యవసాయ పరపతి సంఘం ( పీఏసీఎస్ )చైర్మన్ గా తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి మాజీ ఎంపిటిసి సభ్యులు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి ఎంపికయ్యారు.ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదివారం అధికారిక ఉత్తర్వులు జారీచేసింది.
ఈసందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , అనపర్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ నల్లమిల్లి మనోజ్ రెడ్డి , సొసైటీ చైర్మన్ గా నియమితులైన నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా బలభద్రపురం ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తంచేశారులి
సొమవారం రామవరం గ్రామంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిస్వగృహంలో నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డిని ఘనంగా సత్కరించారు.. అలాగే బలభద్రపురం గ్రామనికే చెందిన మండ సూర్యనారాయణరెడ్డి(తాపీ సూరిబాబు),సింగంపల్లి దేవుడు లను సొసైటీ సభ్యులు గా నియమితులైన సందర్భంగా వారిని కూడా ఎమ్మెల్యే సత్కరించారు.
ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు..
ఈ కార్యక్రమంలో బలభద్రపురం ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు

# మా ఊరి భూమిని కాపాడండి
## - ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గోధూర్ గ్రామ అభివృద్ధి కమిటీ

కోరుట్ల నియోజకవర్గం,మెట్‌పల్లి
(ఆగస్టు 11)(జనసముద్రం న్యూస్ ):

మా ఊరి భూమిని కాపాడండి అంటే సోమవారం రోజున ఇబ్రహీంపట్నం మండలం లోని గోధూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించారు వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని గోధూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము పక్కన ఉన్న భూమి కొంతమంది కబ్జా చేసినారు.
దేవస్థానము యొక్క భూమిని 153 సర్వే నెంబర్ లో ఉన్న వారు వారి హద్దులు దాటి మా గ్రామంలో ఉన్న భూమిలోకి చొరబడడం జరిగింది మీరు సర్వే చేసి వారి హద్దులు నిర్వహించి మా గ్రామం యొక్క భూమిని కాపాడండి అని గూడూరు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల ఎంఆర్ఓ కు వినతి పత్రం సమర్పించినారు ఈ విషయమై అధికారుల



స్పందించి వారం రోజుల్లో 153 సర్వే నెంబర్ గల భూమిని కోలసి హద్దులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో గోదురు గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ ఎడపెల్లి వెంకట స్వామి, ఉపాధ్యక్షుడు తడిసిన ప్రవీణ్, క్యాషియర్ రాధారపు రాజు, రైటర్ వల్ల కొండ శ్రీధర్ మరియు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిధి

ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందుబాటులోకి రానుందని ఆయన వెల్లడించారు.
ఈ పథకం ప్రకారం రాష్ట్రంలోని ఐదు కేటగిరీల బస్సుల్లో బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా, గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు చదువు, ఉద్యోగాలు, వైద్యసేవలు మరియు ఇతర అవసరాల కోసం వచ్చే మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉండనుందన్నారు.
ప్రజలకు మేలు చేసే ఈ నిర్ణయం కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన, అభివృద్ధి దిశగా తీసుకున్న మరో కీలక అడుగని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మహిళల ఆర్థిక భారం తగ్గి, వారి స్వేచ్ఛాయుత ప్రయాణానికి ప్రోత్సాహం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# బావిలో పడి వ్యక్తి గల్లంతు..
## . కుటుంబసభ్యులు, గ్రామస్థుల ఆందోళన...

రామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు 11

రామాపురం మండలం, కుమ్మరపల్లె పంచాయతీ పరిధిలోని ఎగువ హరిజన వాడలో సోమవారం ఉదయం దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రేనిమాని చిన్నప్ప (52) ఉదయం 9 గంటల సమయంలో ప్రమాదవశాత్తు గ్రామంలోని బావిలో పడిపోయాడు.తదుపరి గంటలపాటు ఆయన పైకి రాకపోవడంతో గ్రామస్తులు ఆయన ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న ఫైర్ డిపార్ట్మెంట్ మరియు రెవెన్యూ శాఖ సిబ్బంది కూడా వెంటనే ఘటనాస్థలికి చేరుకుని బావిలో గాలింపు చర్యలను ప్రారంభించారు.అయితే సుమారు 5 గంటలుగా గాలింపు చర్యలు కొనసాగుతున్నా, చిన్నప్ప ఆచూకీ ఇంకా లభించక పోవడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్రామస్థులు వెంటనే జిల్లా అధికారులు స్పందించి గజ ఈతగాళ్లను రంగంలోకి దింపాలని, గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయాలని కోరుతున్నారు.



## ముగ్గు మిల్లుల యాజమాన్యాలు కార్మికులకు సదుపాయాలు కల్పించి సరైన వేతనం ఇవ్వాలి..

### సిఐటీయు మండల కన్వీనర్ బైరం దయానంద్




దామరచర్ల మండలం.ఆగస్టు 11.(జనసముద్రం న్యూస్):
మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ముగ్గు మిల్లుల కార్మికుల సమస్యలపై కార్మికుల నాయకురాలు ఎస్ నీలాబాయి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు, ఇట్టి సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడుతూ యాజమాన్యాలు కార్మికుల ద్వారా వెట్టి చాకిరి చేయించుకొని వేతనాలు మాత్రం సరిగా ఇవ్వకపోవడం సరైనది కాదని కార్మికులకు ఇవ్వవలసినకనీస సౌకర్యాలైన బెల్లం,చెప్పులు,మాస్కులు, బట్టలు సరిగా ఇవ్వడం లేదని మండిపడ్డారు,అలాగే గతంలో ముగ్గు మిల్లుల యాజమాన్యాలు ముగ్గు పిండికి టన్నుకు 70 రూపాయలు ఇస్తుండగా మిషన్ల పేరుతోటి టన్నుకు 40 రూపాయలకు కుదించడం కార్మికుల పొట్ట కొట్టినట్లేనని అన్నారు,అదేవిధంగా మండల కేంద్రంలో సుమారు 80 ముగ్గు మిల్లులు ఉండడంతో వాటిలో దాదాపుగా 1000 మంది కార్మికులు పనిచేస్తున్నారని ఈ ముగ్గు మిల్లుల ద్వారా మండల కేంద్రంలో చుట్టుపక్కల ప్రాంతాలలో ప్రజానీకానికి దుమ్ము ధూళి ప్రవహిస్తుండగా ఏనాడైనా అధికారులు ముగ్గు మిల్లులను పర్యవేక్షించకుండా ఉన్నారని వెంటనే మిల్లులను పరిశీలించి కార్మికులకు అన్ని విధాలుగా అండగా నిలబడాలని అలాగే మండల పరిధిలో గల ముగ్గు మిల్లులలో స్థానిక కార్మికులను పనిలోకి తీసుకోకుండా బయట వ్యక్తులను పనిలో పెట్టి ఈ ప్రాంత కార్మికులకు అన్యాయం చేస్తున్నారని తక్షణమే స్థానిక కార్మికులను పనిలో చేర్పించుకోవాలని వీటితోపాటు ప్రమాద బీమా,వెల్ఫేర్ బోర్డు కార్డులు కార్మికులకు వర్తించే విధంగా ముగ్గు మిల్లుల యాజమాన్యాలు చొరవ చూపాలని అన్నారు,కార్మికులు అందరూ ఐక్యంగా ఉండాలని పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుకూలంగా ముగ్గు పిండికి టన్నుకి 80 రూపాయలు కార్మికులకు ఇచ్చి వారికి న్యాయం చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మాలోత్ వినోద్ నాయక్,ఎర్ర నాయక్ పాపా నాయక్, కార్మికులునాగులు,రాందాసు,రవి,సైదాతదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకం పై వాహనదారులకు అవగాహన కల్పించిన పోలీసులు



జనసముద్రం బంగారుపాళ్యం ఆగస్టు 11..
చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం బంగారుపాళ్యం అరగొండ రోడ్డు కొత్తపల్లి ఫ్లై ఓవర్ వద్ద సోమవారం పోలీసులు ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ పై అవాహన కల్పించారు. వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాబు,హెూమ్ గార్డు ఉదయ్ పాల్గొన్నారు.

## ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి వైఎస్ఆర్ సీపీకి తీరని లోటు: మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి




రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 1 1
వైఎస్ఆర్ సిపి సీపీ సీనియర్ నాయకులు, దేవపట్ల సర్పంచ్ ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి వైఎస్ఆర్ సీపీకి తీరనిలోటని మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం ఆవులవాండ్లపల్లెలో ఆవుల వేణుగోపాల్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి,దేవపట్ల గ్రామ అభివృద్ధి కి వేణుగోపాల్ రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని ఆయన ప్రశంసించారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుమారులు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి ని, వారి సోదరుడు ఆవుల మల్లికార్జున రెడ్డి లను పరామర్శించారు.వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాథరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, వివి ప్రతాప్ రెడ్డి,మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, వాసుదేవ రెడ్డి, సర్పంచులు అంచల రామచంద్ర, దండు నాగభూషన్ రెడ్డి, పాల వెంకట రమణ నాయుడు, కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, మేధావుల ఫోరమ్ నియోజక వర్గ అధ్యక్షుడు జానం రవీంద్ర యాదవ్,బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ భాస్కర్, కో ఆప్షన్ అయ్యవారు రెడ్డి, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, జి ఎం డి ఇర్షాద్,మాజీ సర్పంచ్ బట్టా ప్రభాకర్ నాయుడు, రాళ్లపల్లె రవీంద్ర నాయుడు, మాజీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిన్నమండెం అంజనప్ప, మాజీ ఎంపీటీసీ శివయ్య,మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకట రమణ , లక్కిరెడ్డిపల్లె ఎంపిటిసి లు జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరి వారి వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 11
ఆదివారం రాత్రి రాయచోటి పట్టణం పిడిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన రాయచోటి కొత్తపేట వాస్తవ్యులు లాయర్ కందుకూరి ఈశ్వరయ్య గారి కుమారుడు విజయ్ కుమార్, సుప్రియ రావు ల వివాహ రిసెప్షన్ వేడుకలో రాష్ట్రటీడీపీకార్యనిర్వాహకకార్యదర్శిటీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు



## అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఎస్పీ ఆదేశాల మేరకు విద్యార్థులకు శక్తి టీం బృందాల అవగాహన కార్యక్రమాలు



రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 11
అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో శక్తి టీం బృందాలు సోమవారం పలు పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్ & బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, డయల్ 112, శక్తి యాప్ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.
విద్యార్థినులకు గుడ్ టచ్ & బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు మరియు మహిళలపై జరిగే నేరాలపై మరియు చట్టాలపై, సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాల గురించి వివరించారు. ఏదైనా సమస్య ఎదురైతే 112 నెంబర్ కు ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలని సూచించారు.

## రైల్వే కోడూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వరలక్ష్మి ప్రమాణ స్వీకారం

**- రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో నాదెండ్ల మనోహర్ ,ముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ కీలక సందేశం**

**- పగడాల వరలక్ష్మి ప్రమాణ స్వీకార వేడుకలో రైతు సంక్షేమం పట్ల ముక్కా రూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హామీ**

**- రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంకు హాజరైన గౌరవ మంత్రి నాదెండ్ల మనోహర్ , టీడీపీ పార్టీ ఇంచార్జ్ %&% కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి**

**- మంత్రి నాదెండ్ల మనోహర్ గారికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లు, చైర్మన్ లు పల ఎన్ డి ఏ కుటమినాయుకులు,అభిమానులు**

20 సంవత్సరాలు రైల్వే కోడూరులో లేని అభివృద్ధిని ఒక్క సంవత్సరంలో చేసి చూపించిన గౌరవ ముఖ్య మంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, గౌరవ ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ నాయకత్వం అని ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా పై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా సేవలు అందిస్తున్నం అని ముక్కా రూపానంద రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో, ప్రజల ఆదరణ మధ్య రైల్వే కోడూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శ్రీమతి పగడాల వరలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాలు, ఆహారం & వినియోగదారుల వ్యవహారాల మంత్రివర్యులు గౌ. శ్రీ నాదెండ్ల మనోహర్ ,రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,తిరుపతి ఎమ్మెల్యే అరని శ్రీనివాస్ , హస్తకల చైర్మన్ పసుపులేటి హరి ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, అతిగారి కృష్ణ, ముక్కా సాయి వికాస్ రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర ,జయప్రకాశ్,గడ్డంచంగల్‌రాజు , అనిత దీప్తిహాజరై నూతన చైర్మన్‌కు శభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ రేణిగుంట ఎయిర్‌పోర్ట్‌కి చేరుకున్న వెంటనే, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఘన స్వాగతం పలికి రైల్వే కోడూరుకు తీసుకువచ్చారు. ఫంక్షన్ హాల్ వద్ద మంత్రిగారికి ముక్కా రూపానంద రెడ్డి , ముక్కా సాయి వికాస్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ – "కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి. అందుకే రైతులు పంట అమ్మిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యేలా చర్యలు చేపట్టిందిమార్కెట్ కమిటీలను రైతుల అవసరాలకు అనుగుణంగా మోడర్నైజ్ చేస్తున్నాం. రైల్వే కోడూరు మార్కెట్ కమిటీకి నూతన చైర్మన్‌గా పగడాల వరలక్ష్మి నియమించబడటం రైతులకు మరింత మేలు చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు."అని అన్నారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ – "మామిడి రైతుల దగ్గర నుంచి బొప్పాయి రైతుల వరకు ఎదుర్కొన్న సమస్యలను కూటమి ప్రభుత్వం అతి స్వల్ప కాలంలో పరిష్కరించింది. రైతులను పీడిస్తున్న దళారీలపై నియంత్రణ తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి కాబట్టి రైతులకు మేలు చేసే ప్రభుత్వం కేవలం కూటమి ప్రభుత్వం మాత్రమే. గత 20 సం,, లోపించిన రైల్వే కోడూరు అభివృద్ధిని ఒక్క సం,, పాలనలో చేసి చూపించాం. మార్కెట్ కమిటీ అభివృద్ధి ద్వారా రైతుల ఆదాయం పెరగడం, పంటలకు తగిన ధర దక్కడం మా లక్ష్యం. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాపై పెట్టిన నమ్మకాన్ని కొనసాగిస్తున్నాం అని అన్నారు. రైల్వే కోడూరు పరిసరప్రాంతాల్లో భవిష్యత్‌లో పలు సేద్య ప్రాజెక్టులు చేపట్టాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో సాగునీటి కాలువల విస్తరణ, చెరువుల పునరుద్ధరణ, మైక్రో ఇరిగేషన్ సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వబడనుంది. "అని పేర్కొన్నారు.



ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాము. దళారి వ్యవస్థను అరికట్టి రైతులకు గిట్టుబాటు ధర అందేలా కృషి చేశాం. రైల్వే కోడూరులో మార్కెట్ సౌకర్యాలనుపెంచి,రైతులుపంటలువిక్రయించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం." అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లోఎన్డీఏనాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం పూర్తయినా అనంతరం మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ వారు ముక్కావారి పల్లెలోని ముక్కా రూపానంద రెడ్డి నివాసానికి విచ్చేసి వారి కుటుంబ సభ్యుల ఆతిథ్యాన్ని స్వీకరించారు.

## ఒంటిమిట్టలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి నేడే పోలింగ్

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ఆగస్టు 11:
జడ్పీటీసీ ఉపఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు మండలంలో పూర్తయ్యాయి. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమగ్ర ప్రణాళికతో కసరత్తు చేపట్టారు. సోమవారం ఉదయం ఒంటిమిట్ట జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి పోలింగ్ అధికారులు పోలింగ్ సామాగ్రితో తమ తమ కేంద్రాలకు బయలుదేరారు.
మండలంలో మొత్తం 24,606 ఓట్లకు గాను 30 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఒక ప్రెసైడింగ్ ఆఫీసర్ (పి.ఓ.), ఒక అసిస్టెంట్ ప్రెసైడింగ్ ఆఫీసర్ (ఏపి.ఓ.), ముగ్గురు ఓపి.ఓ.లు కలిపి ఐదుగురు సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. ప్రతి కేంద్రంలో ఓటరు జాబితాలు, బ్యాలెట్ బాక్స్ లు, అవసరమైన ఫారమ్‌లు, సీలింగ్ మెటీరియల్ తదితర అన్ని సామాగ్రి అందజేశారు.





భద్రతా పరంగా వన్ ప్లస్ త్రీ ఫార్మాట్‌లో పోలీసు సిబ్బందిని నియమించడంతో పాటు, ప్రత్యేకంగా మొబైల్ పార్టీలను కూడా ఏర్పాటు చేశారు. 650 మంది దాకా పోలీసులు విధులు నిర్వర్తించనున్నారు. ఏవైనాఅక్రమాలు, గందరగోళం చోటుచేసుకోకుండా పటిష్ట నిఘా పెట్టారు. 12వ తేదీ మంగళవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు.
ఓటర్లు సమయానికి కేంద్రాలకు వచ్చి తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల శాఖ విజ్ఞప్తి చేసింది.

## 22వ వార్డు వడ్డెరపాలెం లో జరిగిన పోలేరమ్మ అమ్మవారి కి కుంకుమ బండ్ల కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఆగష్టు 11
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 22వ వార్డ్ లో పోలేరమ్మ అమ్మవారి కి కుంకుమ బండ్లు కట్టి ఊరేగించే కార్యక్రమం ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, కంభంపాటి అనిల్ కుమార్, మాచర్ల నియోజవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, కొమెర అనంతరాములు, బత్తుల





వెంకటేశ్వర్లు (చిన్నబ్బాయి), బత్తుల మల్లిఖార్జున, బత్తుల దుర్గారావు, టి.డి.పి కౌన్సిలర్స్ మరియు టి.డి.పి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు కలిసి పాల్గొన్నారు.

## ఎస్సీ ,ఎస్టీల వారి భూములకు రక్షణ కల్పించాలి

**-తాసిల్దార్ కు పలు సమస్యలపై పరిష్కరించాలని వినతి.**

**-తాలూకా జేఏసీ అధ్యక్షులు, డాబా, రమేష్.**

కుందుర్పి, ఆగస్టు 12, జన సముద్రం న్యూస్:
ఎస్సీ, ఎస్టీల వారి భూములకు రక్షణ కల్పించాలని ఎస్సీ ,ఎస్టీ,లు తాలూకా జేఏసీ అధ్యక్షుడు ,డాబర్, రమేష్ స్థానిక తాసిల్దార్ అధికారి దాసరి, ఓబులేష్ ను వారిని కోరారు. సోమవారం ఎస్సీ ఎస్టీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కుందుర్పి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దాసరి ఓబులేష్ కు ఆ కమిటీ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్రం సిద్ధించే ఏడు దశాబ్దాలు గడిచి వెళ్లిన నేటికీ దళితులు, గిరిజనులకు స్మశాన వాటిక స్థలాలు లేక వారి పొలాలకు రస్తా సౌకర్యాలు లేమితో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీల పైన జరుగుతున్న దాడులను నివారించాలని ఆకాంక్షించారు. ఇప్పటికైనా తమకు రాస్తాను, స్మశాన వాటిక స్థలాలును కేటాయించేలా ,దాడులు నివారించేలా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కుందుర్పి రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 539 లో దాదాపు 45 ఏళ్లుగా సాగులో ఉన్నారని, వారికి పట్టా పాస్ బుక్ లు మంజూరు చేయాలని కోరారు. సర్వే నంబర్ 314-8లో 5-40 సెంట్లు విస్తీర్ణం పొలం ఎస్సీలకు సంబంధించిన భూమి అని, అగ్రకులం వారి నుంచి ఈ పొలంకు రక్షణ కల్పించాలని తహశీల్దార్ కు తెలిపారు. జంబుగుంపల ఇతర గ్రామాలలో ఎస్సీలకు స్మశాన వాటికలు స్థలం కేటాయించాలన్నారు. అనంతరం నూతన తాసిల్దార్ కు దాసరి, ఓబులేసుకు వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ. మీ సమస్యల పరిష్కారం కోసం పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు ,నరసింహ, మండల అధ్యక్షుడు, సునీల్, ఉపాధ్యక్షుడు, సురేష్, నాగరాజు, తిమ్మయ్య, ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం ,ఆగస్టు12.2025

# పేకాట స్థావరం పై దాడి నిర్వహించిన ఎస్సై.

జనసముద్రం న్యూస్ ఆగస్టు 11
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.



ద్వారకాతిరుమల మండలం ఐ ఎస్ మాలసాని శివారులో పేకాట స్థావరంపై ఎస్సై సుధీర్ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో 10 మందిని అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి 4,770/-నగదు 8 బైకులు స్వాధీనం చేసుకుని ద్వారకా తిరుమల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లుగా ఎస్ ఐ తెలియజేశారు ఈ సందర్భంగా ద్వారకా తిరుమల ఎస్సై సుధీర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు అనగా కోడిపందాలు పేకాట లు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా కోడి పందాలు పేకాటలో నిర్వహిస్తున్నట్లు వంటి సమాచారాన్ని డయల్ 112 కు గాని లేదా ద్వారకాతిరుమల ఎస్సై యొక్క ఫోన్ నెంబర్ 9440796653 నకు సమాచారం అందించిన ఎడల చట్ట ప్రకారం జుదా రుల పై చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యం గా ఉంచుదామని ఈ సందర్భంగా తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
ఆగస్టు 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమల లోని కుంకులమ్మ గుడి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది .భీమడోలు కు చెందిన చిట్టూరి సతీష్ కుమార్ లక్ష్మి దంపతులు బైక్ పై దర్శనానికి వస్తు మలుపు వద్దకు రాగానే రోడ్డుపైన నడుస్తున్న రాజును ఢీకొట్టారు .ఈ ఘటనలో రాజుతో పాటు బైక్ పై ఉన్న దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి .స్థానికులు వారిని 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు .మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడమే ప్రమాదానికి కారణమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గడిచిన నెలలో మూడు యాక్సిడెంట్లు అదే సమీపంలో జరిగాయి. దీనికి సంబంధించిన అధికారులు స్పందించి మరోసారి యాక్సిడెంట్ జరగకుండా చూడాలని ఆలయానికి వచ్చేభక్తులు మరియు గ్రామస్తులు కోరుచున్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నాలుగు మండలాల సొసైటీ చైర్మన్లు.

జనసముద్రం న్యూస్ఆగస్టు 11
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.



గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు మర్యాదపూర్వకంగా కలిసిన గోపాలపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల, సొసైటీ చైర్మన్లు,

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీపై ఎంతో నమ్మకంతో ఈ సొసైటీ చైర్మన్ గా మిమ్మల్ని నియమించిందని దానికి అనుగుణంగా రైతాంగానికి మేలు చేసే విధంగా ప్రభుత్వానికి మన నియోజకవర్గానికి మీ మీ సొసైటీలకు మంచి పేరు తెచ్చే విధంగా మీ పరిపాలన ఉండాలని ఒక సమర్థవంతమైన పాలన అందించి .మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

ద్వారకాతిరుమల మండలంలోని సొసైటీ చైర్మన్ లు ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం అందించి స్వామివారి మెమొంటోను అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు , ద్వారకాతిరుమల మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీను ,దేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆంద్రు అనిల్ , మండల పార్టీ నాయకులు, గన్నమని హరికృష్ణ , తిరుమల పాలెం సొసైటీ చైర్మన్, మాసిరెడ్డి హరిబాబు , గుండుగోలనుకుంట సొసైటీ చైర్మన్ అద్దంకి రామచంద్ర శేఖర్ , రామన్నగూడెం సొసైటీ చైర్మన్, బొబ్బా రాము , గున్నంపల్లి సొసైటీ చైర్మన్ అక్కిసెట్టి సుధాకర్ , జి కొత్తపల్లి సొసైటీ చైర్మన్, రేగంటి రాంబాబు , నాలుగు మండలాల సొసైటీ చైర్మన్ లు పాల్గొన్నారు.

# స్మశానానికి దారి చూపండి సిపిఐ డిమాండ్



చిలమత్తూరు జనసముద్రం ఆగస్టు 11

శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యర్యంలో స్మశానవాటికకు రహదారి చూపండి మహాప్రభో అంటూ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.అనంతరం తహసీల్దార్ నటరాజుకు వినతి పత్రం అందించారు.ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి పంచాయతీ కొర్లకుంట ఎస్సీ కాలనీ వారికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటికీ స్మశానవాటికకు రహదారి లేకపోవటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈసారి ఎస్సీ కాలనీ నందు ఎవరైనా చనిపోతే ఎమ్మార్వో కార్యాలయం ముందుకు తీసుకువచ్చి ఇక్కడే గుంత తవ్వి పూడ్చి అంత్యక్రియలు చేస్తామని సిపిఐ నాయకులు మరియు గ్రామస్తులు తెలిపారు.

వెంటనే తహసిల్దార్ నటరాజ్ స్పందించి వారంలో సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం జరిగిందిఅంతటితో ఆందోళన విరమించి వెనుతిరిగారు.

ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకుడు బి.వి.వెంకటేష్,కొర్లకుంట గ్రామ ఎస్సీ కాలనీవాసులు నరేంద్ర, వేణుగోపాల్,రామంజి,గంగాధర్,గంగప్ప, తిమ్మన్న,నరసింహప్ప,లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు

# సిఎం చంద్రబాబు కు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన రాజారత్నం





జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగస్టు 11

ఆగష్టు 15వ తేదీ నుంచి ఏపీ లోని మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ టీడీపీ యువ నాయకులు చల్లా రాజారత్నం హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన- తవణంపల్లి తహసిల్దార్ సుధాకర్

జనసముద్రం తవణంపల్లి ఆగస్టు 11



రెవిన్యూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కృషి చేస్తానని చిత్తూరు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తవణంపల్లి తహశీల్దార్ సుధాకర్ తెలిపారు. చిత్తూరు రెవెన్యూ భవన్ నందు జరిగిన రెవెన్యూ అసోసియేషన్ ఎన్నికల నందు ఆయన రెండవసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా తవణంపల్లి తహసిల్దార్ ఆఫీస్ లో ఉద్యోగులు ఆయన కలిసి అభినందించారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులు అందరూ ఏకతాటి గా నిలిచి ఐక్యతను చాటారని , అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు .జిల్లారెవిన్యూ అసోసియేషన్ ,జిల్లా యంత్రాంగానికి మధ్యన వారధిగా నిలిచి రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తానన్నారు. జిల్లా కు మంచి పేరు తీసుకురావడానికి ఉద్యోగుల యొక్క పనితీరు ను ప్రామాణికంగా నిర్ణయించి వారి యొక్క పనితీరును పెంపొందించడానికి కృషిచేస్తానన్నారు.

వచ్చే నెలలో రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం నందు క్రీడ పోటీలు జరగనున్నదని ఇందులో చిత్తూరు జిల్లా జిల్లా పేరు నిలపడానికి రెవిన్యూ ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తిని నింపి ఇంతకుముందులా మరిన్ని పథకాలను కైవసం చేసుకుంటామని ఆయన వివరించారు.

# వాహనాల తనిఖీలు నిర్వహించిన ఎస్ హెచ్ ఓ బాలస్వామి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఆగస్టు.11)జనసముద్రం న్యూస్





ఘట్కేసర్ లో వాహనాల తనిఖీ సోమవారం సాయంత్రం 5:00 గంటల నుండి 7:00 గంటల వరకు ఘట్కేసర్ ఎస్ హెచ్ ఓ ఎం.బాలస్వామి ఆధ్వర్యంలో వారి సిబ్బంది తో కలిసి,ముందస్తుగా ఎలాంటి నేరం జరగకుండా చూడటానికి,నేర నివారణ చర్యలలో భాగంగా ఘట్కేసర్ అంబేద్కర్ చౌరస్తాసమీపంలోవాహనాలతనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపడం నేరం హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని,మైనర్లకు వాహనము ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు. త్రిపుల్ రైడింగ్ చేయరాదు రాంగ్ రూట్లో వెళ్లకూడదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల బాలికల పాఠశాల ను తనిఖీలు చేశారు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.





(జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్నేన్ )

కరీంనగర్ జిల్లా చింతకుంట బాలికల గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ విద్యార్థులతో భోజనం చేసిన మంత్రి.దొడ్డుబియ్యం సరఫరాపై మంత్రి అడ్లూరి ఆగ్రహం.

డీ.ఎస్వో పై చర్యలకు సివిల్ సప్లై కమిషనర్‌కు ఆదేశాలు.కరీంనగర్ జిల్లా చింతకుంటలోని బాలికల గవర్నమెంట్ గురుకుల పాఠశాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్. అకస్మికంగా సందర్శించి పలు సమస్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తనిఖీ సందర్భంగా బాలికలతో కలిసి భోజనం చేసిన మంత్రి 15 రోజులుగా నాణ్యతలేని దొడ్డుబియ్యంతో వంట చేస్తున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ నుంచి ఫిర్యాదు అందుకున్నారు.

విషయాన్ని తక్షణమే సీరియస్‌గా తీసుకున్న మంత్రి, కరీంనగర్ డీ.ఎస్.ఓ.తో ఫోన్‌లో మాట్లాడి తక్కువ నాణ్యతగలబియ్యాన్నివెంటనేమార్చాలనిఆదేశించారు. అనంతరం సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్‌తో ఫోన్‌లో మాట్లాడి,బాధ్యతా రహితంగా వ్యవహరించిన డీ.ఎస్.ఓపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సమస్యనురెండురోజుల్లోపరిష్కరించాలి ని స్పష్టం చేశారు.

ఆశ్రమ పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, పలు అభివృద్ధి పనులకు సూచనలు ఇచ్చారు.

మెస్ పరిసరాల అభివృద్ధి,అవుట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకం,అదనపువాటర్ ప్లాంట్ నిర్మాణం,వారం రోజుల్లో స్టీల్ వంట పాత్రల ఏర్పాటు,స్కూల్ చుట్టూ ప్రహరీ నిర్మాణం .ఆక్రమణ నివారణ కోసం ,క్యాంపస్‌లోఎలక్ట్రిసియన్ నియామకం అదేవిధంగా, విద్యార్థుల క్రీడా అభివృద్ధి కోసం బాస్కెట్ బాల్ కోర్టు మరియు మైదానం అభివృద్ధికి కూడా మంత్రి హామీ ఇచ్చారు. తల్లిదండ్రులతో మాట్లాడిన మంత్రి వారం లోపలసమస్యలపరిష్కారానికిచర్యలుతీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఎస్సి విద్యార్థుల సంక్షేమంపై రాజీపడే ప్రసక్తే లేదని,మా సీఎం గారిది స్పష్టమైన దృష్టి,సంకల్పమని ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు.

# గుండాల మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య







యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

గుండాల మండలంలో పలు అభివృద్ధి పనులకు లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు.

గుండాల మండల కస్తూరిబా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు..గుండాల మండల కేంద్రంలోని ఎస్సి కాలనీ లో సీసీ రోడ్డుకు, మాసన్ పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ లో సీసీ రోడ్డు & గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, మరిపడిగ గ్రామంలో ఎస్సీ కాలనీ లో సీసీ రోడ్డు, సీతారామపురం గ్రామంలో ఎస్సీ కాలనీ లో సీసీరోడ్డు ,వెల్మజాల గ్రామంలో ఎస్సీ కాలనీ సీసీ రోడ్డు & గౌడ సంఘం భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.. అనంతరం గ్రామంలో ఎస్సీ కాలనీ లో సీసీ రోడ్డు & అంగన్వాడీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన, సుద్దాల గ్రామంలో ఎస్సీ కాలనీ లో సీసీ రోడ్డు, బ్రాహ్మణ పల్లి గ్రామంలో ఎస్సి కాలనీ లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

# ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్నేన్ )



రామడుగు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారంటీ లు అమలు చేయాలని పోచమ్మ చౌరస్తా నుంచి బిజెపి కార్యకర్తలు భారీ ర్యాలీ తో ఎంపీడీవో కార్యాలయం చేరుకోవడంతో పోలీసులు అడ్డగించారు దీనితో పోలీసులకు బిజెపి నాయకుల మధ్య తోపులాట జరిగింది ఎంపీడీవో అందుబాటులో లేకపోయేసరికి ఎంపీడీవో వచ్చేదాకా భీష్మించుకొని కూర్చున్నారు గంట సమయం తర్వాత ఎంపీడీవో రావడంతో వినతి పత్రం అందజేశారు అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ గారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అర్హులైన మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 2500/- రులు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి

రైతులకు అన్నీ రకాల వడ్లకి 500/- బోనస్ వెంటనే అందించాలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో మొదటి విడత సాయం అందించాలని

2 లక్షల ఉద్యోగాల ప్రకటన విడుదల చేయాలి

వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు, వికలాంగులకు పింఛన్లు మంజూరు చేయాలి

వృద్ధాప్య 4000/- రులు మరియు వికలాంగులకు 6000/- రుల పెన్షన్ అమలు చేయాలని

లేనియెడలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పూరిల శ్రీకాంత్ గౌడ్ దళిత మూర్తి అధ్యక్షులు సంటి జితేందర్ యువమోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్ బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్ వేముల కుమార్ బీజేవైఎం జనరల్ సెక్రెటరీ దయాల రాజు కుమార్ ఎడవెల్లి లక్ష్మణ్ అక్షయ్ కార్పోక అంజి బాబు భాస్కర్ రవి శ్రీధర్ ఎల్లయ్య ప్రభాకర్ కరుణాకర్ మహేష్ మల్లేశం అభిషేక్ రెడ్డి పార్టీ నాయకులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడే సమస్య లేదని తేల్చి చెప్పిన ఆదివాసి గిరిజనులు

**జనసముద్రం ప్రతినిధి జన్నారం మండలం ఆగస్టు 11:**

సోమవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని కవ్వాల్ సమీప గ్రామమైన పాల గోరీల వద్ద నివాసం ఉంటున్న ఆదివాసి బిడ్డలపై ఫారెస్ట్ అధికారులు ఇష్టమొచ్చిన రీతిలో ఆడవారిని చిన్న పిల్లలను కూడా చూడకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని వారు తెలిపారు. ఒక ప్రాంతంలో ఉన్న భూమి మా తాతల కాలం నుంచి వారసత్వంగా వస్తున్న మా భూమిని మేము గత 8 సంవత్సరాల నుండి మా యొక్క భూమిలో గుడిసెలు వేసుకొని స్థిరపడి ఉన్నాము అప్పటినుండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నామని అనుకునే లోపే ఫారెస్ట్ అధికారులు మాపై పోలీస్ అధికారులతో వచ్చి మాపై ఆక్రమంగా 35 కేసులు పెట్టి



మమ్ములను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అటు రెవెన్యూ అధికారులు ఇటు ఫారెస్ట్ అధికారులు మా యొక్క భూమిపై చట్టపరంగా సర్వే చేసి మా తాతల నుండి సంక్రమిస్తే మా యొక్క భూమిని మాకు అప్పజెప్పి మాపై పెట్టిన 35 కేసులను ఎత్తివేస్తూ మా వద్ద నుండి తీసుకెళ్లిన ఆరు ఫోన్లను మరియు ఆరు లక్షల 55 వేల రూపాయలను ఫారెస్ట్ అధికారులు ఇవ్వాలని వారు కోరారు లేదంటే మేము ఎస్సీ ఎస్టీ కమిషనరేట్కు వెళ్దామని మాకు ఉన్న బాధలను పై అధికారులకు విన్నవించుకుంటామని చెప్పారు కవ్వాల్ శివారులోని 112 సర్వేనెంబర్ లో 633 ఎకరాల భూమి ఉన్నందున మేము ఇక్కడికి వచ్చి ఉన్నామని మమ్ములను ఫారెస్ట్ అధికారులు బెదిరింపులకు గురి చేయడమే కాకుండా చంపిన ఇక్కడి నుండి వెళ్ళమని వారు పేర్కొన్నారు ఇప్పటికైనా దీని తక్షణమే పై అధికారులు దృష్టి సారించిమాకు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు చూడాలనివారువిలేకరులసమావేశంలోవివరించారు

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరుతో బీహార్ లో ఓట్ల తొలగింపును ఎన్నికల కమీషన్ మానుకోవాలి
## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్




**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.11)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**

ఎన్నికల కమిషన్ ను అడ్డం పెట్టుకొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీహార్ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరుతో వాస్తవమైన ఓటర్లను సుమారు 65 లక్షల మందిని ఓటరు జాబితానుండి తొలగించడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు.సోమవారం రోజున బీబీనగర్ లోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

**ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ**

జరగనున్న బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపొందడం కోసం ఎన్నికల కమిషన్ ను పావుగా వాడుకొని బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరుతో సుమారు 65 లక్షల ఓటర్లను తొలగించడం అంటే జీవం ఉన్న వారిని నిర్జీవులుగా మార్చడమేనని అన్నారు.ఈ చర్య దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా మండిపడ్డారు.ఒక్క బీహార్ రాష్ట్రంలోనే కాకుండా వివిధరాష్ట్రాల్లోఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోను ఇట్లాంటి అవకతవకలు జరిగాయని,ఈవీఎం ట్యాంపరింగ్చేశారని,ప్రతిపక్షపార్టీలు గగ్గోలుపెట్టినా ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పకపోవడం చూస్తుంటే నిజంగానే,ఎన్నికల కమిషన్,బిజెపి లు కుమ్మక్కయ్యాయని నమ్మవలసి వస్తుందని అన్నారు.బెంగళూరుసెంట్రల్ పార్లమెంట్ పరిధిలోని మహదేవ్ పుర అసెంబ్లీ నియోజకవర్గంలో ఐదు పద్ధతుల ద్వారా వేలాది మంది ఓటర్లను ఓటర్ల జాబితాలో తప్పుడు పద్ధతిలో నమోదు చేశారని, ఆధారాలతో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పెట్టిన రిపోర్టుపై ఎన్నికల కమీషన్,బిజెపి గాని, ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు.ఇట్లాంటి తప్పుడు పద్ధతులను అనుసరిస్తున్న బిజెపి పార్టీకి రానున్న కాలంలో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు లోకదాస్ పవన్,బండారు భగత్,ఎండి మునీర్,పర్వతం మల్లేష్,లోకదాసు సిద్ధూ,ఆకారం నాగరాజు,సగ్గు కృష్ణ,చింతల స్వామి,సుబ్బారావు,జయసింగ్,శోభ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ అనేది పదవి కంటే ప్రముఖమైన జీవన దశ
## పదవి విరమణకు ముందే ఆర్థిక ప్రణాళిక వేసుకోవడం చాలా ముఖ్యం

**.జనసముద్రం న్యూస్ 11 ఆగస్టు ఎల్కతుర్తి మండలం.**

పదవి విరమణ తర్వాత చాలా మంది వ్యక్తులు కొన్ని బాధలను అనుభవిస్తారు. ఆర్థిక సమస్యలు,గుర్తింపు కోల్పోవడం,ఒంటరితనం విచారం వంటివి సాధారణ భావనలు. అయితే, ఈ భావాలను అధిగమించడానికి మార్గాలు ఉన్నాయి.పదవీ విరమణ తర్వాత, ఆదాయం తగ్గడం లేదా స్థిరంగా లేకపోవడం వల్ల చాలా మంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారు.పనిలో పదవిలో ఉన్నప్పుడు ఒక వ్యక్తికి ఒక గుర్తింపు ఉంటుంది, పదవీ విరమణ తర్వాత ఆ గుర్తింపు కోల్పోయినట్లు భావించవచ్చు, ఇది నిరాశకు దారితీస్తుంది.పనిలో పదవిలో ఉన్నప్పుడు సహోద్యోగులతో కలిసి పనిచేయడం, పదవీ విరమణ తర్వాత ఒంటరిగా అనిపించవచ్చు. పదవీ విరమణ చేసిన తర్వాత, తాము చేసిన పొరపాట్లులేదాతగినంతగాపొదుపు చేయలేకపోవడం వంటి వాటి గురించి చాలా మందికి విచారం కలుగుతుంది.కొన్నిసార్లు, పదవీ విరమణ తర్వాత వ్యక్తులు నిరాశకు గురవుతారు. దీనికి కారణం, వారు ఇకపై ఒక నిర్దిష్ట పనిలో నిమగ్నమై ఉండకపోవడం లేదా వారి జీవితంలో ఒక కొత్త దశలోకి అడుగుపెట్టిన అనుభూతి కలగకపోవడం కావచ్చు.ఒక విధంగా చెప్పాలంటే పదవీ విరమణ అనేది ఒక సవాలుతో కూడిన దశ అయినప్పటికీ, దానిని అధిగమించడానికి మార్గాలు ఉన్నాయి. ఆర్థిక ప్రణాళిక, సామాజిక సంబంధాలు మరియు కొత్త విషయాలను నేర్చుకోవడం ద్వారా, ఇంకా సంతోషకరమైన మరియు సంతృప్తికరమైన పదవీ విరమణ జీవితాన్ని గడపవచ్చు.పదవీ విరమణకు ముందుగానే ఆర్థిక ప్రణాళిక వేసుకోవడం చాలా ముఖ్యం. పొదుపు చేయడం, పెట్టుబడులు పెట్టడం మరియు ఖర్చులను నియంత్రించడం ద్వారా ఆర్థికంగా బలంగా ఉండవచ్చు.కొత్త హాబీలు నేర్చుకోవడం, వాలంటీర్గా పనిచేయడం లేదా కొత్త వ్యక్తులను కలవడం వంటివి చేయడం ద్వారా మన గుర్తింపును కాపాడుకోవచ్చు.స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో సన్నిహితంగా ఉండటం, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడం మరియు కొత్త వ్యక్తులను కలవడం ద్వారా ఒంటరితనాన్ని అధిగమించవచ్చు.ఏవైనా మానసిక శారీరక సమస్యలు ఉంటే, వ్యక్తిగత శ్రేయోభిలాషుల, వైద్య నిపుణుల సహాయం తీసుకోవడం మంచిది.పదవీ విరమణ అనేది ఒక కొత్త అధ్యాయం అని గుర్తించి , విరమించిన పదవి కొనసాగింపుగా ఇంకా ఉన్నతమైన కొత్త పదవిలోకి ప్రమోషన్ వచ్చిన రీతిలో సానుకూల దృక్పథంతో ప్రముఖమైన జీవన దశగా ముందుకు సాగి ముందు తరాలకి ఆదర్శంగా నిలవాలి.

## తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ నెల్లికుదురు నందు పోలీస్ అవగాహన సదస్సు

- మహిళల రక్షణ షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం
- మహిళలు, చిన్నపిల్లలు, బాలికలు, విద్యార్థినిలకు షీ టీం భరోసా,
- ధైర్యంగా ఫిర్యాదు చేయండి ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచుతాం.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ ఆగస్టు 11**





మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాలమేరకు నెల్లికుదురు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రమేష్ మరియు షీ టీం ఎస్ఐ సునంద సంయుక్తంగా తెలంగాణ మోడల్ స్కూల్, నెల్లికుదురు, నందు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు .

వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని, ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులు సోషల్ మీడియాతో జాగ్రత్త గా ఉండాలని తెలిపారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు.

ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం కి సమాచారం అందించాలని సూచించారు మా షీ టీం యొక్క మొబైల్ నెంబర్ 8712656935 కు ఫిర్యాదు చేయవచ్చునని ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.

గ్రామాలలో ఎవరైనా డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడిన ఎవరైనా విక్రయించిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు.

యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, పోలీస్ అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని పోలీస్ కళాబృందం వారిచే డ్రామా & పాటల మరియు మ్యాజిక్ షో ల ద్వారా 400 మంది విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

మీ విద్యాసంస్థ పరిసరాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు.

భద్రతా పరమైన ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు.

ఏదైనా సమస్య వచ్చినప్పుడు డయల్ 100 సేవలను వినియోగించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని , అపరిచిత వ్యక్తుల వద్ద నుండి వీడియో కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దన్నారు.

సైబర్ నేరాలు జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని వివరించారు.

టి సేఫ్ అప్ వినియోగం గురించి వివరించారు.

యాంటీ హ్యూమన్ ట్రాఫ్కింగ్ గురించి అది ఏవిధంగా జరుగుతుంది. దాని నుండి ఎలా జాగ్రత్తగా ఉండాలి అని ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ వివరించారు

భరోసా యొక్క సేవలు ఫోక్సో చట్టం గురించి భరోసా రేణుక వివరించారు.

ఇట్టి కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సంతోష్ సోనీ సార్ మరియు అధ్యాపక బృందం,

షీ టీం సిబ్బంది అరుణ రమేష్ ,సౌభాగ్య

నెల్లికుదురు పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ వెంకట్ రెడ్డి గారు మరియు పోలీస్ కానిస్టేబుల్ రాము, ఉమెన్ కానిస్టేబుల్స్ రమ, హైమ.

మరియు పోలీస్ కళాజాత బృందం సతీష్ కుమార్, తిరుపతి, పృధ్విరాజ్ భరోసా స్టాఫ్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

## భార్య వెళ్లిపోయిందని ఉరేసుకుని భర్త ఆత్మహత్య



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఆగష్టు 11:**

భార్య వెళ్లిపోయిందని భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మదనపల్లె మండలంలో వెలుగుచూసింది. తాలూకా పోలీసుల కథనం మేరకు. గాలివీడుకు చెందిన బాలయ్య కుమారుడు అనిల్(35) బి.కొత్తకోట మండలం, బడికాయల పల్లికి చెందిన స్వరూప ను12ఏళ్ళ క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి పిల్లలున్నారు. రెండేళ్ల క్రితం మదనపల్లె బసినికొండకు వచ్చారు. జేసిబి డ్రైవర్ గా పనిచేస్తున్న అనీల్ భార్య ఇటీవల వెళ్లి పోవడంతో ఉరేసుకుని మృతి చెందాడు. ఘటనపై తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మరుగు నీరు నిల్వలతో బాధపడుతున్న ప్రజలకు మున్సిపల్ కార్పొరేషన్ భరోసా



**జనసముద్రం న్యూస్ ఆగస్ట్:11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని శ్రీ వాణి నికేతన్ స్కూల్ ఏరియాలో మరుగునీరు రోడ్లపైకి చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమస్య తెలుసుకొని వెంటనే పరిష్కారం చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ సుజాత మున్సిపల్ సిబ్బంది కి సమస్యలపై తగు సూచనలు ఇచ్చారు అలాగే గ్రామపంచాయతీ నుండి కార్పొరేషన్ అయిన తర్వాత వీధిలైట్లు సమస్యగా మారిందని స్థానిక ప్రజలు తెలియజేయడంతో ఆ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని చైర్మన్ సుజాత అన్నారు

## పిల్లలమర్రి వెంకటనారాయణ గారికి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు





- పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు
- బోళ్ళ చిన్న లక్ష్మయ్య గారి దశదినకర్మకు హాజరు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 12:

మండల కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు సోదరులు పిల్లలమర్రి వెంకటనారాయణ సోమవారం ముష్టికుంట గ్రామంలో పరమపదించారు. వారి పార్థివ దేహానికిమండలకాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఇటివలే పరమపదించిన బోళ్ల చిన్న లక్ష్మయ్య దశదినకర్మకు హాజరై నివాళులర్పించారు. ఈకార్యక్రమంలోపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బంధం నాగేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, నల్లమోతు సత్యనారాయణ, సాదం కొండల్ రావు, మర్సకట్ల సంజీవరావు, మరీదు శ్రీను, చింతేటి సురేష్, హేమూన్ తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లిరవికుమార్ కూతురి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణంలో బైపాస్ వీ కన్వెన్షన్ హాలులో టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ కూతురు నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని వారికి ఆశీర్వచనం చేసినారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయ గౌడ్ , పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు చెరుకు అచ్చయ్య గౌడ్ ఏనుగు ధర్మారెడ్డి సిరికొండ శివకుమార్ మహమ్మద్ గౌరీ రఫీ దిన్ నక్కల ఆదినారాయణ ,హిరేకర్ శ్రీనివాస్, పల్లెల యాదగిరి, కుందవరపు రాజ్ చారి, ముత్తు గుమ్మిడిల్లి రమేష్ పోకల యాదగిరి ,గిరీష్, గ్యాస్ చిన్న నరసింహ సురేష్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం,వెంకటేశ్వర స్వామీ ఆలయాల్లో దొంగతనం

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 11 కరీంనగర్ జిల్లా గంగాధర**

గంగాధర మండలం న్యాలకొండపల్లి H/o కొండన్నపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం మరియు శివాలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు రెండు గుళ్ల తాళాలు, హుండీలు పగులగొట్టి అందులోని సుమారు రూ.6,000 నగదును అపహరించారు. ఈ విషయం పై ఆలయ ఇన్చార్జి మేడిచెల్మల రాజు తండ్రి లచ్చయ్య, గ్రామం న్యాలకొండపల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంగాధర పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. వంశీ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.





## షైన్ హై స్కూల్ లో నులిపురుగుల నివారణకు టాబ్లెట్లు పంపిణీ



**బోనకల్, మధిర నియోజకవర్గం,**
**ఖమ్మం జిల్లా జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 11:**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని షైన్ హై స్కూల్ లో సోమవారం పిల్లలందరికి నులిపురుగుల నివారణకు ఆల్బెండాజోల్ టాబ్లెట్స్ వేయడం జరిగింది. స్థానిక ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశ వర్కర్ పద్మ ఈ కార్యక్రమం లో పిల్లలందరికి టాబ్లెట్స్ వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ. ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరం అని, పిల్లల్లో ఉదర సమస్యలు తొలగించడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ఆరోగ్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మియా, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, బోధనా సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram